Reg. No. 1118.

విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

Vol. 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 14-9-1944 No 134

316119

జర్మనీ సరిహద్దును మిత్రసేన మరొకచోటకూడా దాటింది

మోసిల్లీవద్ద జర్మనుల ఎదురుదాడులు

లండన్, సెప్టెంబరు 13: జర్మనీ సరిహద్దును తెంపుదోళ్లు దాటినమిత్రసేనలహా మధ్య మూరు 60 మైళ్లు. దక్షిణంగా స్ట్రేస్బర్గ్ సరిహద్దును దాటి మహాస్థాన పంపియాత్రను ప్రారంభించిన అమెరికా సేనలను ఫ్రెంచీయ ప్రత్యేకబిస్తుండగానే తెల్లియం సరిహద్దునుంచి పురోగమించిన జనరల్ హాడ్జిసేనలు కైజర్మనీసరిహద్దును మరొకచోటకూడా దాటగలిగినవి. ఈ సేనలు యుద్ధనరకు చక్రవర్తిమీదనేను ఎదుర్కొంటున్న మూడవ దినమించిందం లేదు. సెప్టెంబరులో రీజ్‌కి 12 మైళ్లు ఆగ్నేయంగావున్న రింబ్లుపద్ద జర్మనులు బలీయమైన రక్షణస్థానాన్ని నిర్మించి, మనుషులుంగనులను మాటుపెట్టారు. మిత్రసేనలు దీనికి వక్కగా తప్పుకొని, జర్మనీలో ప్రవేశించాలని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. స్ట్రేస్బర్గ్ ఉత్తరంగా జరుగుతున్న యుద్ధాన్ని గురించి కొత్తవార్త లేమీలేవు. జనరల్ పాటన్ సేనలు మోసిల్లీ నదిని దాటి చోటకూడా దాటగలిగినవి.

క్విబెక్ సమావేశం

సంప్రతింపులు ప్రారంభం

పసిఫిక్ యుద్ధవ్యూహాన్నిర్మాణం జరుగుతుంది

క్విబెక్, సెప్టెంబరు 12: చర్చిల్, రూజ్‌వెల్టు, చర్చిల్ ప్రభృతుల ప్రధానసమావేశం నేడు జరుగుతుందనీ, బ్రిటన్ అమెరికా దేశాల సైనికప్రధాన సమావేశంలో పాల్గొంటారని సమావేశ వ్యవహర్త ఒకరు ప్రకటించారని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

క్విబెక్ సంప్రతింపుల వివరాలు ఎప్పటికప్పుడు అన్నిమిత్రరాజ్య ప్రభుత్వాలకు తెలుపుతూనే వుంటున్నామని అమెరికా ఆంతరంగిక కార్యదర్శి స్టీఫెన్ ఎర్లీ గారు తెలియజేశారు.

'టైమ్స్' పత్రికావ్యాఖ్య

లండన్, సెప్టెంబరు 12: క్విబెక్ లో జపాన్‌ను ఓడించడానికి స్థానులు తయారవుతవనే ఇక్కడి పత్రికలన్నీ అంటున్నవి.

క్విబెక్ సమావేశం గురించి వ్రాస్తూ, లండన్ టైమ్స్ పత్రిక యూరప్ యుద్ధం ముగింపుదశకు రావడం, ఇక్కడున్నంచి సేనావాహినుల పసిఫికరంగానికి మార్చవలసి వుంటుంటల్ల చర్చిల్, రూజ్‌వెల్ట్ ప్రభృతులు ప్రాక్ పశ్చిమ సమస్యల రెంటి గురించీ చర్చిస్తారు.

"జపాన్‌ను పూర్తిగా వోడించడం అమెరికావారికి చాలా ప్రధానంగానూ, ముఖ్యంగానూ వుంది. కొంతవరకు ఈ కారణంవల్లా, ఇతరరంగాలలో బ్రిటన్ సాగించవలసిన కార్యక్రమం చాలా వున్నందునా, తన సేనల పసిఫిక్‌రంగంలో కేంద్రీకరింప లేకపోవడంవల్లా, కొందరు అమెరికన్‌లు, బ్రిటన్ జపాన్‌ను ఓడించే కార్యక్రమంలో తన పూర్తి బాధ్యతను వహించి నిర్వహింపదని ప్రచారం చేస్తున్నారు. ఇతికంటే సత్యదూరమైనది మరొకటి వుండదు. అమెరికా తేల్చుకోవలసిన దెంతుందో అంతగా బ్రిటిష్ కామన్‌వెల్త్ రాజ్యాలూ పసిఫిక్‌లో తేల్చుకోవలసి వున్నదన్న సంగతి విస్మరింపబడుతూ వుంది. పెర్ల్‌హార్బర్ సంఘటన ఎంతగా బోధిస్తోందో సింగపూర్ పతనం అంతగానే బోధిస్తుంది.

"బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో నాలుగు రాజ్యాలు పసిఫిక్‌లో వున్నాయి. పసిఫిక్ భద్రతలో అమెరికాకు ఎంత ఆసక్తి అవసరం వుందో ఈ నాలుగు రాజ్యాలకూ అంత అవసరం వుంది."

ఫిలైనంత త్వరలో బ్రిటిషు సామ్రాజ్యం, అమెరికా, చైనాల బలాన్ని జపానుపై కేంద్రీకరించాలనే విషయాన్ని బ్రిటిష్‌వారు గుర్తించుచునే వున్నారని, 'యార్క్‌షైర్ పోస్టు' పత్రిక వ్యాఖ్యానించింది.

రెండు యుద్ధాలసమ్య తేడాలేదు

బ్రిటన్, అధికారవేశముల కార్మికనాయకుల సమావేశంలో ప్రసంగిస్తూ బ్రిటన్ హోమ్ సెక్యూరిటీమంత్రి హెర్బర్ట్ మారిసన్ గారు యూరప్ యుద్ధం ముగింపుకు వచ్చిందనీ, అఖరఘట్టం కనిపించుతూనే వుందనీ చెప్పారు.

"జర్మనీయుద్ధం, జపాన్ యుద్ధం మధ్య ప్రధానంగా ఎలాంటి తేడా లేదనీ, జర్మనీ వోటమి జరిగిన తరువాత దూరప్రాచ్య యుద్ధం కట్టుదలతో ఇంకా ఎక్కువ శక్తితో సాగింపబడుతుందని హెచ్చరించారు.

బ్రిటన్ యుద్ధాన్ని తీవ్రతీవ్రతరం చేస్తుందనీ అన్నారు.

బెల్జియంలో...

తీవ్ర జర్మన్ ప్రతిఘటన

లండన్, సెప్టెంబరు 12: ఆల్బర్టుకాల్వపై బ్రిటిష్ సేనలు తమ బ్రిడ్జిహెడ్ స్థానాలు విస్తరింప జేసుకోడానికి ప్రయత్నించడం జర్మనులు తీవ్రప్రతిఘటన సాగిస్తున్నారు. ఐతే, బ్రిటిష్ సేనల వ్యూహం నిర్ణీతకార్యక్రమంప్రకారం సాగిపోతున్నది.

ఆల్బర్టుకాల్వకు ఉత్తరంగావున్న నెదిలెల్ బ్రిటిషు పీఠం వశమైంది.

లీజ్‌కి ఉత్తరదక్షిణదిశలగా, రూహ్ నదికి మిత్రసేనలు విస్తరిస్తున్నవి. నూట్రెస్టు దక్షిణంగా నాల్గుమైళ్లలోవున్న ఇజెన్ ఇమెయిల్‌జ అమెరికనలు పట్టుకున్నారు.

సీజ్ ఫ్రీడ్ శ్రేణివద్ద

లండన్, సెప్టెంబరు 12: ఈడెన్ అనే పట్టణానికి పూర్వపు, ఆకెన్ పట్టణానికి దాదాపు ఆగ్నేయంగా 10 మైళ్లదూరం అమెరికన్ ప్రదేశమైనట్టి ఈ మధ్యాహ్నం జర్మనీసరిహద్దును మరొకచోటకూడాదాటిందని 'సుప్రీమ్' కార్యాలయప్రకటన తెలియజేస్తున్నది. జర్మనీ సరిహద్దును ఎంత మిత్రసైన్యం ఇప్పటికే దాటిందో, ఎంత దూరం వరకు చొచ్చుకుపోగలిగిందో తెలియజేయలేదు. ఈడెన్ పట్టణాన్ని దాటి 16 మైళ్లు దూరంగా పురోగమించారని మీహాయ్యదానికి వీలవుతున్నది. ఆకెన్‌కు ఆగ్నేయంగా ఇదమిత్థమని జర్మన్ రక్షణ శ్రేణిని నేన్నీ మిత్రసేనలు ఎదుర్కొనలేదు; కాని, అక్కడక్కడ మాత్రం శత్రు ప్రతిఘటన లేకపోలేదు.

సీజ్ ఫ్రీడ్ శ్రేణివద్ద అమెరికన్ సేనలు అధికసంఖ్యాబలంతోనే జర్మనీ సరిహద్దు నుదాటినట్లని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. జనరల్ హాడ్జ్ ఆధ్వర్యం క్రింద పోరాడుతున్న అమెరికన్ సేనలు కొత్తగా మరికొంతపురోగమనం సాగించినవనే వర్తమానం ఏదీలేదుగాని, కోబ్లెంజ్, రూహ్ ప్రాంతాలకు పోయే ప్రధానరస్తాల పై స్ట్రేకు వాయవ్యంగా సమాయత్తమై వున్నట్లు తెలుస్తున్నది. ఈ సేనలమందు భాగంలో మోసిల్లీకి ఉభయపార్శ్వాలను ఆరణ్యాలు వున్నవి. ఐతే, ఈ అడవులలో నుంచే జర్మనీకి పోయే రస్తాలుకూడా లేకపోలేదు.

అమెరికన్ కవచదళాలు సెప్టెంబరు 11 వ తేదీన సాయంత్రం 4-11 గంటలకు జర్మనీ సరిహద్దును దాటినవి. 12 వ తేదీ ఉదయాన టాంకులుకూడా జాబు చాకచక్యంగా చొచ్చుకుపోయినవి.

మోసిల్లీప్రాంతం....

జనరల్ పాటన్ ఆధ్వర్యం క్రింద అమెరికన్ తృతీయ సైన్యం మోసిల్లీకి దక్షిణంగా మోసిల్లీనదిని జయప్రదంగానే దాటుతున్నవి. ప్రస్తుతం మెట్జ్‌పశ్చిమ మిత్రదాడుల ఉధృతం సాగుచునేవున్నది.

జర్మన్ ప్రతిఘటన

మోసిల్లీ నదీతీర పరిస్థితి ఇటీవల కొన్ని రోజులకంటే, ఇప్పుడు ఆశాజనకంగా వున్నదని తృతీయసైన్య కార్యాలయ ప్రకటన. మెట్జ్, థియోన్‌విల్లీలవద్ద అమెరికను కాల్బల దళాలు, కవచదళాలు పోట్లు పొడుచుతూనే వున్నవి. ఐనప్పటికీ, జర్మను ప్రతిఘటన సమసిపోయే సూచన ఏదీ కనిపించడంలేదు. జర్మను సేనలు విపరీతంగా అగ్నివర్షం కురిపిస్తుండగా, మిత్రసేనలు మోసిల్లీని దాటవలసి వచ్చింది. నది తూర్పు ఒడ్డున అమెరికను సేనల స్థానాలపై జర్మనులు యెదురుదాడులు ఎక్కువగా సాగించారు. టోల్ ప్రాంతంలో జర్మనులు ఒక్కమ్మడిగా తోసుకువచ్చారు కూడా, దారుణమైనపోరు సాగించి, జర్మనులను వెనకకు నెట్టివేయడం జరిగింది.

జర్మనులు కాల్చిన ఫిరంగుల ఫలితంగా ఒక అమెరికన్ బ్రిడ్జిలో కొంతభాగం నాశనమైంది. దాన్ని ఇంజనీర్లు వెంటనే మరమ్మతు చేశారు. న్యూఢిల్లీ ఇప్పటికీ జర్మనుల చేతులలోనే వున్నది ఐతే, ఈ పట్టణ పరిసర ప్రాంతాలలో జర్మను పురుగులేకు.

మిత్రస్థానాల ధ్వంసం

టోల్—మెట్జ్‌ల మధ్య నదిపైవున్న అమెరికన్ స్థానాలను జర్మన్ ఫిరంగులు సర్దుపర్చ చేస్తున్నవి. ఐనప్పటికీ, అమెరికన్, కాల్బల, టాంకుదళాలు విపరీతంగా నదినిదాటి తూర్పుఒడ్డున చేరుతున్నవి. అంచేత, త్వరలో జర్మనులు అనేకచోట్ల పలాయనం కాకతప్పదు

జర్మనీలోకి తిరోగమిస్తున్న నాజీసేనల మార్గాలు రూర్, రైన్లాండు ప్రాంతాలలో వున్నవి కాబట్టి, ఆమార్గాలపై మిత్రవిమానాలు నిర్విరామంగా దాడులు జరుపుతవనీ, అంచేత అక్కడి జర్మన్ ప్రజలు సురక్షిత ప్రాంతాలనుంచి ఖాళీచేయాలని ఐజెన్ హోవర్ ప్రత్యేక సందేశాన్ని ప్రకటించాడు.

దక్షిణఫ్రాన్సు, ఉత్తర ఫ్రాన్సు నుంచీ పురోగమిస్తున్న మిత్రసేనల సంధింపు జరిగిందని జనరల్ ఐజెన్‌హోవర్ కార్యాలయప్రకటన పేర్కొనుచున్నది.

జర్మనీ సరిహద్దుదాటిన మిత్రసేనలు స్ట్రేకు వాయవ్యంగా చేరినవి.

విడిపత్రిక ఒకఅణా.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

Vol. 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 14-9-1944 No 134

విలేఖరులకు గాంధిజీ హితవు

నాలుగవనాటి సంభాషణలారంభం

సంప్రతింపుల భగ్నమొనర్ప బ్రిటిష్‌ప్రభుత్వం ప్రయత్నిస్తోందా?

బొంబాయి, సెప్టెంబరు 13: నేటిదినం ఉదయం 11 గంటలకు గాంధి-జిన్నాగార్లు జిన్నాగారిభవనంలో మరల సంభాషణలు ప్రారంభించిరి. 2 గంటల 15 నిముషములు సంభాషణలు జరిగినపిమ్మట గాంధిమహాత్ముడు బిర్లాభవనమునకు వెళ్లిపోయిరి. మరల సాయంకాలము 5-30 గంటలకు సంభాషణలు ప్రారంభమగును.

పత్రికా ప్రతినిధులకు గాంధిజీ మందలింపు

నేడు జిన్నారో సంభాషణలు ముగించి గాంధిగారు వెలుపలికిరాగానే అద్భుత గుమికూడియున్న పత్రికా ప్రతినిధుల మందలిస్తు మా ముఖభావాలనుబట్టి సంభాషణల ధోరణిని గూర్చి ఊహించకూడదని హెచ్చరిక తెలిపిరి. 'కేవలము ఆహార్యోతులను తప్ప మరెట్టిదాదమును మా ముఖవైఖరినిబట్టి మీ రూహించకూడదని గాంధిమహాత్ముడు చెప్పెను.

ఉభయనాయకుల ముఖభావాలను ఆధారంగ గైకొని సంభాషణల ధోరణి వివరిస్తు నేటి దినం ఉదయం ఒక బొంబాయి పత్రికలో ప్రచురింపబడిన రిపోర్టును మహాత్ముడు ఖండించి, జిన్నాగారిపైపు తిరిగి 'నేను చెప్పినది సరేనా? మీరీదినం ఉదయం పత్రికలు చదివినారా? అనవసరప్రవాతలు అధికంగ ప్రచురింపబడినవి. కార్యాన్ని భగ్నమొనర్ప యత్నించువారు ఏమేమి చేయుదురో మీకు తెలియదు" అనిరి.

'ఈ విషయాలను గురించి ఎందుకు ఆందోళన'యని జిన్నాగారనిరి.

పిమ్మట గాంధిమహాత్ముడు పత్రికా పత్రినిధులను హితమొసగుచు ఇట్లు చెప్పిరి— మా ఇరువురను మీరు బాగుగ తెలియుదు. మమ్మలనిద్దరిని మీరు ప్రస్తుతం భేటాగాంపవలివేయవలయును. అట్లుకాక మా ముఖభావాలను మా మనోభిప్రాయాలను మీరు గ్రహింపప్రయత్నించిన మీరు ప్రచురింపతలచిన దానిని దుంపుగ మాకు చూపవలెను. భారతదేశానికి ప్రజాకోటికి సేవచేయు ఉద్దేశము మీపన్న మీరు ఓర్పుతో దొరకుందవలెను."

మంగళవారము సంభాషణలు

ఉదయం 10-30 గంటలకు ప్రారంభమయి మధ్యాహ్నం 1 గంటకు ముగిసిన సంభాషణలు తిరిగి సాయంకాలం 5-30 గంటలకు సరిగ్గా ప్రారంభమై రాత్రి 7 గంటలకు ముగిసినవి.

మొత్తం మీద మంగళవారం రోజున సంభాషణలు నాలుగు గంటల పర్యంతం జరిగాయి ఏమి మాట్లాడారో, ఎవ్వరికీ తెలియదు. సంభాషణలు ఏ ధోరణిని అనుసరిస్తున్నవో మరో ప్రాణికి తెలీదు. గాంధిజీ సోమవారంసాయంత్రం ప్రార్థనల సందర్భంలో అన్నట్లు ఒక్క భగవంతుడే సాక్షి.

కాని, వీరిరువురి ధోరణి ఎలావుంది అనే విషయమై విలేఖరులు ఊహాగానం చేస్తూనేవున్నారు. తిరిగి బుధవారం ఉదయం, సాయంత్రం కూడా సంప్రతింపులు జరుగుతవనే ప్రకటన కొంత ఆశాజనకంగా వుందని అభిప్రాయపడుతున్నారిక్కడ అంతా.

ఇవాళ సమావేశంలో జిన్నాగారే అధికంగా మాట్లాడారని తెలుస్తోంది. గాంధి-జిన్నా సంప్రతింపులు జరుగుతూ వున్న జిన్నాగారి భవనంపైఅంతస్తుగల కిటికీలు తెరువబడివున్నాయి. భవనప్రాంగణంలో వున్న విలేఖరులకు జిన్నాగారి 'అభినయం' కనిపించుతూ వుంది. ఈ కిటికీలోంచి ఒక విషయాన్ని గాంధిజీకి చెప్పుతూవున్నపుడు తన చూపుడువేలును పైకెత్తి ఏదో ఒక విషయాన్ని స్పష్టంచేస్తున్నారనీ, మరొకసారి గుప్పిటపట్టి, ఎడమచేతిలో గట్టిగా గద్దె ఒక విషయప్రాధాన్యాన్ని గాంధిజీకి నచ్చజెపుతున్నారనీ భావించడానికి అవకాశం కలిగింది. తరచు ఏదో కాగితాలనుంచి కొన్ని సంగతులను గాంధిజీకి చదివి వినిపించుతూవున్న దృశ్యంకూడా స్పష్టంగా కనిపించింది.

రాత్రి సరిగ్గా 7 గంటలకు సంభాషణలు ముగియగానే ఇద్దరూ కిందికి దిగి వచ్చారు. గాంధిజీ బిర్లా భవనానికి బయలు దేరడానికి ముందు జిన్నాగారితో కరస్పర్శ గావించారు. గాంధీజీ బయటకు వస్తూవుండగా ఒక విలేఖరి ఏదో ప్రశ్నించబోగా "తిరిగి రేపు ఉదయం 11 గంటలనుంచి 1 గంటవరకూ, సాయంత్రం 5-30 నుంచి 7 గంటలవరకూ సంభాషణలు జరుగుతవి" అని జిన్నాగారనన్నారు.

"నేను మీచేతుల్లో ఉన్నాను"

ఉదయం గాంధిజీ జిన్నాగారి భవనానికి రాగానే మళ్లా ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీయు ఆతురత కనిపించారు. "ఇప్పటికి తీసినవి చాలు" అని గాంధిజీ అంటే, జిన్నాగారు గాంధిజీని చూచి "నేను మీ చేతుల్లో ఉన్నాను" అన్నారు. ఇరు

2-వ పేజీ చూడుడు

పత్రికా విలేఖరులలో గాంధిజీ - జిన్నా

సంభాషణల సరళి

జిన్నాగారు వెట్టుదిగిరారా?

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, సెప్టెంబరు 13: గాంధి-జిన్నా సంప్రదింపులు, భారత జాతీయ వర్గాలలో ఆశలు కలిగించు సరళిలో సాగుతూ వున్నట్లు కనిపించును.

జిన్నాగారు దాదాపు పదిసంవత్సరాలుగా జాతీయోద్యమానికి దూరంగా వుంటూ వచ్చారు. ముస్లింలలో అయినా ఆయనచుట్టూ మంచి సలహాదారు లెవ్వరూ లేరు. ఉన్నవారంతా ఆయన్ను మెచ్చుకుంటూ ఆయన ఔనన్న దానికంటా తలవూపుతూ వుండేవారే అందుచేత "ఈ నాడు బ్రిటిషుప్రభుత్వం ఇండియానుంచి నిష్క్రమిస్తే మన సంగతి ఏమిటి" అనే ప్రశ్న జిన్నాగారిని నిరంతరం బాధిస్తూనే వుంది.

కనుకనే గాంధిజీ ఎంత హామీ ఇచ్చినా ఏమీ ప్రయోజనం వుండకపోవచ్చు. హృదయపూర్వకంగా, సంపూర్ణ సహకారం చేస్తామని గాంధిజీ అభయమంగానీ, స్వతంత్ర భారతవర్షంలో హిందువులూ, మహమ్మదీయులూ కలిసి పురోగమించగలరని గాంధిజీ ఆశగానీ, ఐక్యతకోసం ముస్లిం ప్రజానీకపు బలపత్రమైన కోరికగానీ, జిన్నాగారిమీద ఏమీ పనిచేసినట్లు కనిపించదు.

కాంగ్రెస్ వర్గాలలో కొంత నిరాశాభావం ఏర్పడినట్లు గోచరిస్తుంది. ఏదో ఒక మహత్తరసంఘటన జరిగితే తప్ప జిన్నాగారు పదే పదే, బ్రిటిషు ప్రభుత్వానికి గావించుకూవున్న "విభజించి వెళ్లండి" అనేది జ్ఞప్తికి విరమించుకుంటారని తోచదు సంప్రదింపులు విఫలమవడానికి తనే కారణం అని బయట ప్రపంచానికి కనిపించటం జిన్నాగారికి ఇష్టం లేదు అంచేతనే దేశం యావత్తు అత్యంతాతురతతో ఫలితాలకోసం నిరీక్షించుతూ వుంటే, ఈసంభాషణలు అలా పొడిగింపబడుతూ వున్నాయి.

ఇవన్నీ ఇలావున్నా గాంధిజీ, ఫలితాలనుంచి తలంచకుండా, మనఃస్ఫూర్తిగా సంభాషణలను సాగించుతూవున్నారు. ఫలితం భగవదధీనం చేసినారు అసలు ఆఖరివరకూ గాంధీజీ ఎన్నడూ నిస్పృహ చెందరు.

మహాత్ముని జీవిత సందేశం

గ్రంథరూపంగ ప్రకటన

జన్మదినసంనాడు కానుకగ సమర్పింపబడును

బొంబాయి, సెప్టెంబరు 13: 'గాంధిజీ' అను పేరుతో 500 పుటలుగల గ్రంథం ఒకటి తయారుచేయబడుచున్నది. గాంధి మహాత్ముని జీవితచరిత్ర, ఈ 75 సంవత్సరములలో వారు సాగించిన ఉద్యమములను గూర్చి ప్రఖ్యాత రచయితలు వ్రాసిన వ్యాసాలు, వారి జీవిత సందేశాన్ని వివరించు వ్యాసాలు ఇందులో నున్నవి అంతేకాక బాల్యంనుండి గాంధిగారి ఫోటోలు దాదాపు 100 ముద్రింపబడినవి. కడచిన రెండు నెలలనుండి ఈ గ్రంథం తయారగుచున్నదనియు, అక్టోబరు 2 వ తేదిని సేవాగ్రామంలో 75 వ జన్మదినమునాడు గాంధి మహాత్ముడకు కానుకగ సమర్పింపబడుననియు తెలియుచున్నది. బొంబాయిలోని కర్ణాటక పబ్లిషింగు కంపెనివారీగ్రంథమును ముద్రించుచున్నారు.

ఆగాఖాను భవనంలో కస్తూరిబాయి గాంధి అంత్యక్రియలు ఫిలిం తీయబడెను. ఈ ఫిలిం సెంటిపును ప్రభుత్వమువారు గాంధి మహాత్ముని మనుమడు కనుగాంధి గారికి ఇచ్చియున్నారు. ఈ ఫిలింలోని ఫోటోలు చక్కని గ్రంథరూపంగ జన్మదినంనాడు ప్రచురింపబడునని తెలియుచున్నది. రాను న్న కస్తూరిబాయి స్మారకనిధి కార్యవర్గ సమావేశంలో ఈ విషయమై నిర్ణయం గావింపబడును.

(యు. ప్రె)

రుమేనియాతో యుద్ధవిరామపు టొడంబడిక

నిన్న మాస్కోలో సంతకములు జరిగినవి

మాస్కో, సెప్టెంబరు 13: సెప్టెంబరు 10 నుండి 12 వరకు సంప్రదింపులు జరిగిన పిమ్మట 12 వ తేదీన మాస్కోలో రష్యా, బ్రిటను, అమెరికా ప్రతినిధులు రుమేనియా ప్రతినిధులు రుమేనియా యుద్ధవిరామపు టొడంబడికయందు సంతకములు చేసిరని మాస్కో రేడియోలో నేడొక ప్రకటన గావింపబడినది.

'యుద్ధ పరిస్థితులు విషమంగా వున్నవి'

జపాను ప్రధాని హెచ్చరిక

లండన్, సెప్టెంబరు 12: "మనల నెదుర్కొనుచున్న యుద్ధపరిస్థితులు అత్యంత విషమముగానున్నవి. తాము నిర్వర్తింపవలసిన విధులన్నిటిని జపానీయులందరు సర్వశక్తులు నిర్వర్తించెదరు గాక యని మేము ఆశించుచున్నాము." అని జపాన ప్రధాని జపాను ప్రజలకు పంపిన సందేశమును టోకియో రేడియో బ్రాడ్‌కాస్టు చేసెను. జపాను పార్లమెంటు 85 వ అవధర సమావేశాంతమున జపాను ప్రధాని ఒక ప్రకటన గావించుచు తత్సమావేశములో విజయసాధనకై నిర్ణయింపబడిన చర్యలను వెంటనే సంపూర్ణముగా అమలుచేయవలసిందిగా గావించెను. యుద్ధకృషిని ద్విగుణీకృతోత్సాహముతో కొనసాగింపవలసిందని జపాను జాతి ఆయన కోరెను. దేశమునకు సంభవించిన ఆపదను తొలగించుటకు ప్రభుత్వమువారు గైకొనుచున్న 'నిశ్చితమైన యుద్ధచర్యలను' విస్పష్టము చేయుటకు పార్లమెంటుసమావేశము జరుపబడెనని ఆయన జ్ఞాపకముచేసెను.

బుతిడాంగ్ ప్రాంతంలో మిత్రసేనల విజయం

రంగూనుకు దక్షిణంగ శత్రునావలపై బాంబులు

కాండి, సెప్టెంబరు 12: బుతిడాంగ్‌కు నైరుతిదిక్కున శత్రుసేనలు ఆక్రమించుకొనియున్న ఒక కొండప్రదేశమునకై కడచిన నాలుగుదినములు గూర్చా సేనలకు శత్రుసేనలకు తీవ్రమగు పోరాటం జరిగినదనియు, తుదకు గూర్చా సేనలు ఈ ప్రదేశాన్ని వశమొనర్చుకొనెననియు ఆగ్నేయ ఆసియా సైనిక కేంద్రము నుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది.

మిత్రవిమానాలు అరకాను టిడ్డిమగోదు ప్రాంతాలలో శత్రుస్థావరములపై బాంబులు వేసి అధికమును నష్టం కలుగకేసినట్లు ప్రకటింపబడినది.

శత్రునావలపై బాంబులు

బర్మాకు సప్లైయిలు తీసికొనిపోవుచున్న శత్రు నావలపై మిత్రవిమానాలు బాంబులు వేసినట్లు ఒక అధికార ప్రకటన గావింపబడినది. రంగూనుకు దక్షిణంగ సూరుమొళ్ల దూరంలో కొన్ని పర్తకనావలను, వాటి రక్షణకై కూడ వచ్చుచున్న సాయుధ నావలను మిత్రవిమానములు కనిపెట్టితి. దాదాపు 82 గంటలకాలము మిత్రవిమానాలు దాడులు సలిపి ఈ నావలజట్టుపై బాంబులవర్షం కురిపించినవి. ఆ ప్రాంతంలో ఇంత బలమైన శత్రునావలజట్టు ఒకటే

(2-వ పేజీ చూడుడు)

గాంధి-జిన్నా సంభాషణల యెడ బొంబయి సుముఖత

బిర్లా భవనంలో చక్కని ఏర్పాట్లు

[ఒక ప్రత్యేకవిలేఖరి]

బొంబాయి, సెప్టెంబరు 11: ఏదో చెరుకు వాటుగా పడుతూవున్న చినకలను మినహాయించితే ఈ ప్రాంతంలో వర్షాకాలం ఆఖరుపాదానికి వచ్చిం దనవచ్చు; మన సాంఘిక రాజకీయాలూ ఆదశలోనే వున్నాయని ఆశిద్దాం! ఆకాశం మేఘావృతమై వున్నా, వాతావరణపరిస్థితులు మనోహరంగా వున్నాయి. ఇంకొకటి, వర్షవాయువులు వీచడం విరమించుకున్న తరువాత ప్రారంభమయ్యే వుడకబెట్టడం మొదలు కాలేదు. రాజకీయ 'వాతావరణం' మాత్రం జనకటికీ ఇప్పటికీ ఎంతో మార్పు పొందింది

బ్రహ్మాండమైన రాజకీయ సంఘటన ఏదన్నా జరుగబోతోందా అంటే అనాడు బొంబాయి నగర మంతా, మరుక్షణంలో మహాసంగ్రామం ప్రారంభం కాబోతుందేమో, లేక కనీసం గొప్ప క్రికెట్ ఆట ప్రదర్శన బహుశా వుండేస్థుడో, ఉన్నట్లు ఉండేది.

పురవీధులలో తిరుగుతున్నా, ట్రాములలో ప్రయాణం చేస్తున్నా, సినిమా ప్రదర్శన శాలల్లో కూర్చున్నా ఒక్క విషయమే గోచరిస్తున్నది. గాంధి-జిన్నా సంభాషణలఫలితం గురించి కొంచెం ఆందోళన వున్నా సామాన్యంగా ప్రజలు ఈ సంభాషణల యెడ బహునిర్లక్ష్యంగా వున్నారు. లేమనింగ్, విపరీత ధరలతో నానాఅవస్థా పడుతూ జీవితాలు తారుమారై, తిండి కోసం రాంతాపత్రయపడుతూవున్న ప్రజానీకానికి ఈ ఉన్నత రాజకీయాలనురించి కలవరపడవలసిన అవసరం వుందని నే నుకోను.

ఈ సంభాషణల పరిణామం గురించి ఆదిలో కొన్ని పత్రికలు బహుసిపాదంగా చిత్రించి ప్రజల్లో కలిగింపజేసిన క్రమంగా తగ్గి, ఇప్పుడు కొంచెం స్థితిమితంగా విషయ పరిశీలన ప్రారంభమైంది. ప్రజల కనంగీకారంగా వుండే ఎలాంటివరతులనుగానీ గాంధిజీ అంగీకరించరనుభావం రోజురోజుకూ బలపడుతూవుంది.

రాజకీయపేత్తలు మెదలకుండా వున్నారనికూడా దీనర్థం. కాంగ్రెస్‌వర్గాలు తమ ధర్మాన్ని నెరవేర్చుతూనే వున్నాయి సభలు, సమావేశాలు ఈరోజుల్లో నిత్యకృత్యమైనాయి; ఈ సభల్లో గాంధిజీని బలపరుస్తూ ప్రముఖులు ప్రసంగించుతూవున్నారు. తత్ఫలితంగా ప్రజాభిప్రాయం, ప్రజాభీష్టం బహిర్గతత్వానికి వచ్చింది.

బొంబాయి కార్పొరేషన్ కాంగ్రెస్ పక్షంలో చిన్న తుపాను రేగుతూవుంది. సి. ఆర్. ప్రతిపాదన ప్రతికూలవర్గం వారిలో హెచ్చుమంది మహారాష్ట్రులే, వీరి నాయకుడు డాక్టర్ దేశముఖ్, లాలాపల ఏదో చేస్తూవుంది ఈ ప్రస్తుత సంభాషణలకు తమ ప్రాతికూల్యాన్ని తెలుపవలసిందని వీరు మునిసిపల్ కాంగ్రెస్ పార్టీని కోరుతున్నారు. ఈఉన్నత శ్రేణి రాజకీయాలు, తమ పార్టీ సామాన్య లక్ష్యాలకు సంబంధించినవి కావని ఇతరుల అభిప్రాయం. ఇందులో ముఖ్యంగా గమనింపతగ్గ విషయం, సిబ్బధనావళికి సంబంధించిందిగారు, ముఖ్యంగా కాంగ్రెస్ అభిమానవర్గాల్లో ఇలాంటి అభిప్రాయం ప్రబలంగా వున్నది అనేదే. ఈ తుపాను ఎలా లేచిందో అలాగే అణిగిపోతుందని ఆశించడానికి ఆధారాలు లేకపోలేదు.

ఒక వాణిజ్యవర్గాల విషయానికి వస్తే, వర్తకప్రముఖు లెల్లరూ ఈ సంభాషణల యెడల ఉత్సాహాన్ని ప్రదర్శించ

2 వ పేజీ చూడుడు

సింహళ రాజ్యాంగ చట్టం

చిత్తు ప్రణాళిక వివరాలు

కొలంబో, సెప్టెంబరు 12: మంత్రి సంఘంవారు తమ సమగ్ర వివరణలతో సహా అధినివేశ దేశీయాంగమంత్రికి పంపిన సింహళ రాజ్యాంగచట్టపు చిత్తు ప్రణాళిక ఈరోజు మధ్యాహ్నం స్టేట్‌కౌన్సిలులో చర్చకు వచ్చింది.

రాగల రాయల్ కమిషనువారి కార్యకలాపాలను గురించి దేశీయాంగమంత్రికి తమకూ కలిగిన భిన్నాభిప్రాయాలవల్ల మంత్రివర్గంవారు తమ ప్రణాళికను ఉపసంహరించుకొన్న సంగతి మరచిపోరాదు.

ఆచిత్తు ప్రణాళికలోని ముఖ్య వివరాలిట్లున్నవి:

మొట్టమొదటిది — రాజుగారితోనూ, స్టేటుకౌన్సిలుతోనూ కూడిన పార్లమెంటు స్థాపన. రాజుగారి ప్రాతినిధ్యం గవర్నరుగారు జరపలుగారు నిర్వహించాలి. పార్లమెంటు న్యాయకర్తల్ని సమ్మతించేటట్లయితే సెనేటు అనే పేరుతో రెండవ ఛేంబరుకూడా ఒకటి సృష్టించాలి.

రెండవది—సాంఘిక సాంస్కృతిక వాదరబాదీ లేకుండా, ఆయాప్రాంతాలనూ, అక్కడక్కడ జనసంఖ్యనుబట్టి ఉన్నబరువుకు అనుగుణంగా ప్రాతినిధ్యం ఏర్పాటుచేసి, తదనుసారంగా వచ్చిన సుమారు నూరుగురు సభ్యులతో స్టేటుకౌన్సిలు నిర్మాణం కావాలి. ఒక్కొక్క రాష్ట్రానికిన్ని జనాభాప్రకారం ప్రతి 75 వేల కొక్కడు చొప్పునా, వైశాల్యప్రకారంగా ప్రతి చదరపుమైళ్ళకొక్కడు చొప్పున ఇదరంగానూ సభ్యులుంటారు. రాష్ట్రాలలోని నియోజకవర్గ జిల్లాల పద్దుపద్దులను నియమించే పూచీ ఒక సరిహద్దుల విచారణ సంఘంవారు వహించాలి. ఏ వర్గంవారికైనా సరియైన ప్రాతినిధ్యం లభించలేదని గవర్నరు జనరలుగారికి తోచినట్లయితే, ఆలోపపూరణ చేయడానికి ఆరుగురు సభ్యులకూ తన యిష్టానుసారం నియమించుకొనే అధికారం ఆయనగారి కివ్వాలి.

మూడవది—ఆంతరంగిక ప్రజాపరిపాలనకు సంబంధించిన సర్వవ్యవహారాలలోనూ ఒక బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన, దాని నిర్వాహకాధికారం న్యాయసిద్ధాంత ప్రకారంగా గవర్నరు జనరలుకున్ను, క్రియారూపంలో మట్టుకు మంత్రి మండలికిన్ని, బాధ్యతాయుత మంత్రులకున్ను ఉండాలి. దేశరక్షణా

బెంగాల్ నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.
(ఇంగ్లండులో యిన్‌కార్పొరేటు చాలినది)

పూరీలో అశ్విన పర్వ ఉత్సవమునకు పోవుటకు గాను రైలు ప్రయాణ నిషేధము

భారతదేశరక్షణ నిబంధనలక్రింద ఒరిస్సా ప్రభుత్వమువారిచే జారీచేయబడిన ఉత్తరువు మేరకు దిసవ తెలిసిన స్టేషనులమధ్య పూరీలో అశ్విన్ పర్వపుత్సవమునకు పోవుచున్నట్లు తలంచబడిన ప్రయాణీకులకు రైల్వేవారు టిక్కెట్లు యివ్వరు.

కటక్, బలుగాన్ మధ్య (రెండు స్టేషనులు సహా) అన్నిస్టేషనులకు, దుర్గాంగ్, పూరీమధ్య (రెండుస్టేషనులు సహా) స్టేషనులకు, 1944 సెప్టెంబరు 22 మొదలు 27 తేదీ వరకు (రెండురోజులు సహా).

కటక్-పూరీ - బలుగాన్ సెక్షన్ మీద యే రెండు స్టేషనులమధ్య స్టేషనుకైనను ప్రయాణముచేయు ప్రయాణీకులకు యీ నిషేధము వర్తించును.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

నోటీసు

అనంతపురం డి॥ ము॥ కోర్టు
O. S. 252/42 I. A. 364/44
అర్జీదారు-వాది:—పల్లెం తిమ్మప్ప.
ఎదిరి
కా॥ అర్జీదారు-రెస్పాండెంట్లు:-1. పామిశెట్టి సాలెమ్మ, 2. పామిశెట్టి లక్ష్మన్న. 3. పామిశెట్టి చలమన్న.

ఈ నెంబరులో 1-12-42 లు కాబడిన ప్రిలిమినరీ డిక్రీలో కనిన మేరకు డిక్రీ మొత్తము చెల్లించనందున ఆయకౌస్తి యేలంవేసి మొత్తము రాబట్టుటకు పైన లు డిక్రీ యిప్పించమని మీ మనుదాఖలు చేసి వుంటున్నాడు. అందుల మీ ఆక్షేపణలు తెలుపుకోను 1944 అక్టోబరు 18 తేది వుదయం 10 ఘంటలకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమందు అర్జీ పరిష్కరించబడునని ఇందుమూలకముగా తెలుపడమైనది.

అనంతపురం 7-9-44. } డి. డి. శ్రీనివాసరావు, అర్జీదారు వకీలు.

నోటీసు

తెనాలి సబుకోర్టులో
O. P. 26/44.
పిటీషనరు:—పెద్దిభొట్ల వెంకటకృష్ణమూర్తి.
రెస్పాండెంటు:—పెద్దిభొట్ల ఆదిలక్ష్మమ్మ

ఈ నెంబరులో పిటీషనరు తాను లేటు పెద్దిభొట్ల నాగేశ్వరరావుగారికి సమీపబంధువని వారసుడనియూ, లేటు నాగేశ్వరరావుగారికి Postal Life Assurance బాబతున్నూ Asian Assurance కంపెనీవారివలనను న్నూ రానున్న Insurance మొత్తములు రు 3,824-14-0 లకు Succession certificate యిప్పించమని పిటీషను పెట్టినాడు. సదరు పిటీషనుపై ఆక్షేపణల నిమిత్తం ది 9-10-44 వ తేదీన వాయిదా వేసినారు. గాన ఎవరికైన ఆక్షేపణలు వున్నయెడల ది 9-10-44 వ ఉదయం 10 గంటలకు సదరు తెనాలిసబుకోర్టుయెదుట చెప్పుకోవలెను. లేనియెడల పిటీషనలు expartee గా విచారింతురు అని తెలియజేయడమైనది.

ఎల్. బసవయ్య బి.ఏ., బి.ఎల్.,
పిటీషనరు వకీలు

నోటిఫికేషను

(1948 మద్రాసు సీల్కు కంట్రోలు ఆర్డరు క్లాజు 8 (Vii) క్రింద ప్రకటింపబడినది.)

మద్రాసు, యిండస్ట్రీస్ అండ్ కామర్సు డిపార్టుమెంటు

మహాసంవేల చౌనులకు పైగా ముసిఫైలేకన్ సిల్కు, కొల్లేగల్, గవర్నమెంటు సెంట్రల్ సిల్కు డిపోకర్ద 1944 సెప్టెంబరు 10-వ తేదీనాడున్న, అవసరమైనచో అదువాతరోజులలోను మధ్యాహ్నము 12 గంటలకు ప్రారంభించి, బజారంగ వేలములో అమ్మబడును. వేలము పరకలు, అమ్మకమునకు దొరకు సిల్కు మొత్తము, మొదలగు వివరములు, కోల్లేగల్ సెంట్రల్ యెస్టేటు గారి నుండి తెలిసికొనవచ్చును.

A. KHALEELI,
Controller,
(Director of Industries & Commerce)
Madras

మనసారదిండిని

[illegible]

పి. శి. ఏ. తండు టంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

గంటల పంచాంగం

తారణ సం॥ భాద్రపద బ॥ ద్వాదశి 1944 సం॥ సెప్టెం 14 గురువారం
తి॥ ద్వా ప 11 59 ఆ॥ తె 3 55 నక్షత్రం ప 3 52 మొ 5 35 కు.
బ॥ త్రయో॥ సెప్టెంబరు 15 శుక్రవారం
తి॥ త్ర ప 1-24 మఘ తె 6-9 నక్షత్రం సా 5 3 మొ 6-46 కు.

తారణ సం॥ భాద్రపద బ॥ ద్వాదశి
గురువారము

క్విబెక్- సంప్రతింపులు

గతవారమురోజులుగా వార్తాసంస్థలు వర్ణించుచూవచ్చిన రూజవెల్టు చర్చిలుగార్ల క్విబెక్ సమావేశము ఆరంభమైనది. జపానుపై తలపెట్టినదండయాత్రా సన్నాహ వ్యూహముల అంత్య నిర్ణయములు జరుగనున్న ఈ సమావేశములో బ్రిటిషు అమెరికను రాజ్యాధిపతులు, వారి సైనిక నిపుణులు మాత్రమే పాల్గొనుచున్నారన్న విషయము, కొంత దిగ్భ్రమకు, ఆశ్చర్యమునకు ఎడమివ్వకమానదు. జపానుపై సాగింపవలసిన దండయాత్రలో అమెరికాతో సరిసమానముగ బ్రిటను కూడ భారము వహింప సంసిద్ధముగనున్నదను వాగ్దానమును చర్చిలు గారివద్దనుండి పొంది, ఈ సంకర్భములో అమెరికా ప్రముఖులకున్న అనుమానములను నివృత్తి చేసికొనుటకే అయిన ఎడల ఈ సమావేశమును ఏ రిద్దరికే అంటిపెట్టి యుంచుటలో విశేషమేమీలేదు. కాని ఈ సమావేశ ప్రకాండ అంతకన్న ఎక్కువగనే యున్నట్లున్నది. ఈ సమావేశమునకు పూర్వము రూజవెల్టు పసిఫిక్ సైనికకేంద్రముల పరిశీలనార్థము పర్యటన గావించియుండెనని ఆయన అంతరంగిక కార్యదర్శి పత్రికాప్రతినిధులకు వెల్లడిచేసెను. అయితే వీరి సంప్రతింపులలో పసిఫిక్ యుద్ధ ప్రస్తావన ఎక్కువగా యుండునా అని వ్యాఖ్యాన రూపమైన ప్రశ్న వేయగా "చాలావరకు' అలాగే యుండు"నని ఆయన సమాధానమిచ్చెను. కాబట్టి పైన సూచించినట్లు పసిఫిక్ యుద్ధములో ముఖ్య భాగస్వాములలో ఒకటైనచైనా ప్రతినిధి దీనిలో పాల్గొనక పోవుట విచిత్రముగనే యుండును. జర్మనీపైని యుద్ధమువలని సావకాశము లేదని మార్షలు స్టాలిను చెప్పినప్పటికీ, రష్యా జపానుల మధ్య యుద్ధము లేని కారణము నరష్యాప్రతినిధి ఈ సంప్రతింపులలో పాల్గొనకపోవుట సహజము. అందువల్ల "వాస్తవ ఇందులో ఏలాంటి పాల్గొంటారో నా కర్థం కావటం లేదు," అన్న కనడాయుద్ధ సమాచారబోర్డు అధ్యక్షుని సందేహము సమర్థనీయము కావచ్చును. కాని చైనా సంగతి అలాంటిది కాదు కదా? మరి రష్యా విషయము ప్రశ్నించినవారు చైనా విషయమై ఎందుకు ప్రశ్నించలేదో ఊహించుటలేదు. ఈ సంప్రతింపుల సందర్భమున పసిఫిక్ యుద్ధమును గురించి వ్యాఖ్యానించుచూ, "పీతైనంత త్వరలో బ్రిటిషు సామ్రాజ్యముయొక్కయూ అమెరికా చైనా దేశములయొక్కయూ, యావత్తు శక్తును కేంద్రీకరించి జపానుపై ప్రయోగించవలసిన అవశ్యకతను, బ్రిటిషువారు గ్రహించుచున్నారు." అని యార్కు షైరుపోస్టు పత్రిక చైనా పేరును కూడ నొక్కి చెప్పియున్నది. అయినప్పటికీకూడ చైనా ప్రతినిధి ఈ సంప్రతింపులలో పాల్గొనుటలేదు. ఇదే సమయములో రూజవెల్టు ప్రతినిధి అయిన బ్రిగేడియర్ జనరల్ పాట్రిక్ హర్లీ చైనాలోని అమెరికను సేనల సర్వసేనాధిపతి జనరలు స్టిల్‌వెల్‌గార్లు, చైనా అధ్యక్షునితోనూ, ఆర్థిక మంత్రితోనూ, యుద్ధవిషయముల గూర్చి మాట్లాడినట్లు వార్తవచ్చినది. తమ సంభాషణలు "తృప్తికరముగ సాగుతున్నట్లు" హర్లీగారు ప్రకటించిరి. కాని ఇంతకు మించి దీని విషయమై ఎక్కువగా వారు గాని, ఇతరులుగాని తెలియచెప్పలేదు. క్విబెక్ సంప్రతింపులకు ఈ సంభాషణలకు అంతర్గత సంబంధమున్నదేమో చెప్పుట కూడ కష్టమే. ఉన్నప్పటికీ, లేనప్పటికీ కూడ, క్విబెక్ సమావేశములో చైనాకు ప్రత్యేక ప్రాతినిధ్యము లేకపోవుట, అసందర్భముగ కనుపడుటయే గాక వెనుక వెండలువిల్కీ-గారు చెప్పిన మిత్రరాజ్యములలో తరగతి తారతమ్యములున్నవను విమర్శకు ఆస్కారమున్నది.

ఏదో విధముగ సంపూర్ణ స్వాతంత్ర్యము ననుభవించుచూ గత 9 ఏండ్లుగా జపాను దండయాత్రను ఎదుర్కొని నిరోధించుచూ, పెసిఫిక్ యుద్ధములో ముఖ్యస్థాన మాక్రమించవలసిన చైనా ఈ సమావేశములో లేనపుడు, భారతదేశ ప్రసక్తి వచ్చుననను ఆశకు ఎడము లేదు. "యుద్ధ నిర్వహణ ప్రస్తావనలు ఎక్కువ ప్రాముఖ్యత వహించినప్పటికీ కూడ, రాజకీయ సమస్యకూడ, వివరముగా చర్చింపబడునను నమ్మకముఇక్కడ వ్యాపించియున్నదని" ఒకమాట క్విబెక్‌నుండి వచ్చిన వార్తా సమూహములో ఉన్నది. 'రాజకీయసమస్య' అనగానేమిటో ఎవరి రాజకీయ సమస్యయో అనునదిసూచనమాత్రముగకూడలేదు. సంలగ్నము ఏమాత్రము లేని ఈ మాటలనుబట్టి ఈ మాట్లాడ్డ ప్రకటింపబడిన ఫిలిప్సులేఖ ప్రభావము క్విబెక్ సంప్రతింపులమీద పడునని ఆశించుట పరియతిని తప్పిన ఊహాగాన మనవలయును. భారతదేశ ప్రసక్తి రావచ్చును. కాని అది రాజకీయసమస్యా పరిష్కారమునకు దారితీయునని ఆశించుట కూడనిది. 1943 లో కన్న ఇపుడు భారతసమస్య యెడల తిరస్కార భావమును విముఖత్వమును చూపుట చర్చిలుగారికి మరింత తేలిక అని చెప్పనవసరములేదు. ఫిలిప్సుగారుగాని, తదితర అమెరికను ప్రముఖులుగాని భారత సమస్య పరిష్కారావశ్యకత ఎడల చూపుచున్న ఉత్సాహము ముందు అమెరికను వ్యాపారమునకు భారతదేశ సుముఖత్వమును పొంది అనుకూలప్రాంతముగా చేసికొనుటకు కారణమని కొందరు అనుచున్నారు. అది సాధ్యము కూడ. అదేనిజమయి సరూజవెల్టును జయించుట చర్చిలుగారికి మరీ సులభ సాధ్యము. "హిందు, ముస్లిము, బ్రిటిషు, అన్న మూడు శక్తులలో, ఏ రెండు ఒకటిగా చేరినప్పటికీ మూడవ వారికన్న బలీయులుగా నున్నది ప్రత్యక్షసత్యము"అని గోపాలకృష్ణ గోఖలేగారు ఎన్నడో చెప్పియుండిరి. నేడు బొంబాయి మౌంటు బ్యాటెన్ మౌంటు కొండ మీద నడచుచున్న సంప్రతింపులు హిందువులు ముస్లిములు ఏకమై బ్రిటిషువారిని విడదీయుటకు ఉద్దేశింపబడినవి. భారత సమస్యా పరిష్కారమునకు క్విబెక్ సంప్రతింపుల కన్న మౌంటుబ్యాటెన్ సంప్రతింపులు ప్రాముఖ్యమైనవి.

హంగేరి సరిహద్దులవద్ద రష్యా సేనలు

లొంజలోనికి సోవియటు సేనల ప్రవేశం

మాస్కో, సెప్టెంబరు 12: సోవియటు రుమేనియా సేనలు కలసి ట్రాన్సిల్వేనియాలో పశ్చిమపు దిక్కుగ పురోగమనం సాగిస్తు హంగేరి సరిహద్దులకు కొన్నిమైళ్ల దూరంలోనున్నవి. ఈ ప్రాంతంలో శత్రువుల ప్రతిఘటన అధికముగనున్నదనియు, రష్యాసేనలు మిర్డ్లు యాకియను, బ్లాడ్, ఆడ్, దేశాలున్నగు ముఖ్యనగరాలు మరికొన్ని జనావాసములనుస్వాధీనపరచుకొనినరని ప్రకటింపబడినది. సోవియటు రుమేనియా సేనలు టిమిసోరా నగరంబాటిక్షహంగేరి సరిహద్దు వైపునకు పురోగమనం సాగిస్తున్నవని అధికార ప్రకటన తెలుపుచున్నది. టిమిసోరా నగరం బుడాపెస్టు నగరానికి 130 మైళ్ల దూరంలో వున్నది. హంగేరి సరిహద్దులకు 30 మైళ్ల దూరంలో వున్నది.

తూర్పు ప్రషియా యుద్ధం

తూర్పు ప్రషియా అగ్నేయపు సరిహద్దువద్ద నున్న లొంజ నగరం అతి శీఘ్రకాలంలో రష్యాసేనల కశమగునని తోచుచున్నది ఈ ప్రాంతంలో కొంతకాలం నుండి దారుణమగు యుద్ధములు జరుగుచున్నవి. నేటిదినం రష్యాసేనలు నగరపు వెలుపలి భాగముల లోనికి ప్రవేశించినట్లు వార్తలు వచ్చినవి. ఈ నగరం రష్యనులవశమైనచో నారనది మీదుగ సేనలను నడుపుటకు రష్యనులకు సౌకర్యం ఏర్పడును.

రీగా ప్రాంతం

రీగాకు ఆగ్నేయంగ 75 మైళ్ల దూరంలో గ్రష్టపిల్సు ప్రాంతాన రష్యాసేనలు ఒక ముఖ్య స్థావరమునుండి శత్రువులను వెనలగొట్టి పేమెలునదినిదాటి నది ఉత్తరపుటడ్డున్న స్థావర మేర్పరచుకొనిరి ఈ ప్రదేశమును స్వాధీనపరచుకొన జర్మనులు జరిపిన తిరుగుబాటులు నిరుపయోగమైనవి.

బల్గేరియాలోని-జర్మను సేనలు

బల్గేరియాలోని జర్మనుసేనలు 120 మైళ్ల ముఖమున సరిహద్దులకు తరుముబడుచున్నవని, బల్గేరియా సైనికాధికారులు ప్రకటించుచున్నారు. ఈవిధంగ బల్గేరియా సరిహద్దులకు తరుముబడుచున్న శత్రుసేనలను ధ్వంసమొనర్ప సరిహద్దులు ఆవలనున్న మార్షలు టిటోసేనలు సిద్ధగ వున్నవి.

జెనరలు టోల్బుఖినుకు మార్షలు బిరుదు

మాసెడోనియాలోని సైనికదళపు ప్రధాన సేనాని జెనరలు టోల్బుఖిను గారికి సోవియటు యూనియను మార్షలు బిరుదు ఇవ్వబడినది. రాయిటర్.

బర్మాయుద్ధం

1 వ పేజీ తరువాయి

ప్రదేశంలో ఇంతవరకు చేరియుండలేదు. ఎన్నినావలు మునిగిపోయినవో చెప్పుటకు వీలులేదు గాని అన్నినావలనుండియు మంటలు పైకిలేచినవనియు నావలజట్టు చెల్లాచెదరై పోయినదనియు నైమానికులు తెలుపుచున్నారు. రంగూనుకు దక్షిణంగ మెనాసెనోవోస్ట్రా ప్రాంతంలో కాలిగాలద్వీపం సమీపాన ఈసంఘటన జరిగినది.

జపానుదండయాత్ర విషాదపరిణామం

ఆగ్నేయ ఆసియా సైనికకేంద్రపు అధికారి నేడు బి. బి. యస్. లో భారతదేశంపై జపానుదండయాత్రగురించి మాట్లాడుచు ఇట్లు చెప్పి:

భారతదేశంపై జపాను ప్రారంభించిన దండయాత్ర విషాదాంతనాటకంగ ముగిసింది. అగస్టునెల వచ్చుసరికి బర్మాలో అంతటా జపాను సేనలు కాలికి బుద్ధిచెప్పుచు పారిపోయి, అలసిపోయి, ఆహారంలేక కుమ్మిరించి, చెన్నంటి వచ్చుచున్న మిత్రసేనల నెదిరింప ఆయుధసంపత్తి లేక, రోగములచే గుడ్డై పారిపోవుచున్న జపాన సేనల దురవస్థ వర్ణనాతీతం. జపాను సైన్యశాలలోను, రోడ్డుకిరువైపులను జపానువారి కళేబరములు కుప్పలు కుప్పలుగ పడియున్నవి.

సైనికులకు మప్పుంటుబాటను ఉద్బోధ

రాబోవు పార్లమెంటు ఎన్నికలలో పాల్గొనుటకు సైనికులు నోటిస్సుగ రిజిష్టరు చేసికొనవలెనని యుద్ధానంతరం శాంతి ఏర్పాటులు ఏవిధముగ సుసంపన్నమవునదీ నిర్ణయించు కార్యంలో సైనికులకు కొంత సంబంధం వుండుట అవసరమనియు నేటి దినం సైనికోద్యోగుల ఎదుట ఉపన్యసించుచు మప్పుంటు బాటను ప్రభువుగారు చెప్పిరి.

గాంధి జిన్నా - సంభాషణలు

1 వ పేజీ తరువాయి

వురు ఒకరిపై ఒకరు చేతులు వేసుకొని లోపలికి వెళ్లిపోయారు.

ఉత్తరప్రత్యుత్తరాల సంగతి

నేడు ఉదయం, సాయంత్రం కలుసుకుంటున్నా, గాంధిజీ-జిన్నా సాహెబుల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుచూనే వున్నాయి. మొదట జిన్నాగారు బ్రిటిషు గాంధిజీవద్ద కొకలేఖ తీసుకుపోయారు. గాంధిజీ దానికి ప్రత్యుత్తరాన్ని తన కార్యదర్శి ప్యారేలాల్ ద్వారా పంపారు. ఈ ప్రకారం జరుగుతూవున్న ఉత్తర ప్రత్యుత్తరాలు ఏ విషయాన్నిగురించి అన్న సంగతి ఇప్పుడు బయటివారికి కొంచెంగా తెలియవచ్చింది.

ప్రతిసమావేశంలోనూ ఉభయుల మధ్య జరిగిన సంవాదంపుల గూర్చి జిన్నాగారు ఓ నివేదిక తయారు చేసి గాంధిజీకి పంపుతూవున్నారనీ, గాంధిజీ వాటిని గ్రహపరుస్తూ తిరిగి పంపుతూ వున్నారనీ తెలుస్తోంది.

మరో మూడోమనిషి ఎవ్వరూ ఈ సంభాషణల సందర్భంలో ఉండడం లేదనును, నాయకు లిరువురూ తమమధ్య జరిగిన సంభాషణల సమగ్రపాఠాన్ని తయారుచేసుకుంటూ వున్నారని తెలుస్తుంది.

నేటి ప్రార్థనలు

నేటి సాయంత్రం ప్రార్థనలకు చాలామంది హాజరైనారు. నేడు గాంధిజీ ఎలాంటి ప్రసంగమూ చేయలేదు.

స్ట్రాబోల్లీ ప్రభువు సందేశము

లండన్‌లోని రాయిటర్ ప్రత్యేక విలేఖరిద్వారా స్ట్రాబోల్లీ ప్రభువు గాంధిజీ, జిన్నాసాహెబులకు ఈ క్రింది సందేశాన్ని పంపినారు:

"భారత ఐక్యతకు ఇంతకాలం ప్రబల ప్రతిబంధకంగా వున్న హిందూ ముస్లిం విభేదాలు తొలిగి,ఉభయులమధ్య సంపూర్ణమైన సామరస్యాన్ని ఏర్పాటుచేయడానికి ప్రస్తుతం జరుగుచున్న గాంధి-జిన్నా సంప్రదింపులు ఉపయోగపడాలని భారతక్షేమాన్ని వాంఛించేవారందరూ, భారత ప్రజలు ప్రార్థిస్తూ వుంటారు.

తరాబోవు పరిష్కారంలో నిమ్నజాతుల, భారత క్రైస్తవుల, ఇతర అల్పసంఖ్యాకుల హక్కులను తప్పక రక్షించగలరని గాంధీజీలో మనం నమ్మకం వుంచవచ్చును. ఇక వెంటనే జరుగవలసింది ప్రధానవర్గమైన సిక్కులతో అంగీకారానికి రావడం.

సమగ్ర పరిష్కారానికి గాను ప్రధాన భారతనాయకులందరూ తమ తమ వర్గముల తరపున సమష్టిగా పని చేయాలనే, ఏకోన్ముఖంగా సాయపడ ఆసక్తులమైన, బ్రిటిషు ప్రజలు ఆశించుతూ వున్నదీ, వాంఛించుచూవు దీ ఐక్యభారత దేశంత పునరావింపబడిన ఏ కోరికా నిరాకరింపబడజాలదు. అలా నిరాకరించాలని బ్రిటిషు ప్రజలు ఉద్దేశ్యమూ గారు. ఐక్య భారతదేశం పూర్తిగా యుద్ధవిర్వహణానికి సాయపడితే రానున్న పసిఫిక్ దండయాత్రా ఫలితాలు - సైనికంగానూ రాజకీయంగానూ కూడా - మహత్తరమైనవిగా వుండగలవు."

జె. జె. సింగ్‌గారి ప్రకటన

"మా సమావేశం ఫలప్రద మగుగాకయని నేనున్నూ నాతోటివారందరూ భగవంతుని ప్రార్థిస్తున్నాం. మీ ప్రయత్నాలు భారతదేశానికి స్వాతంత్ర్యాన్నీ, ప్రపంచానికి శాంతినీ ప్రసాదించుగాక!" అని అమెరికాలోని ఇండియాలీగ్ అధ్యక్షులు జె. జె. సింగ్‌గారు గాంధిజీకీ, జిన్నాగారికి ఒక సందేశాన్ని పంపించారు.

సంభాషణల వివరాలు అతిరహస్యంగ యుంచబడుచున్నవి

బొంబాయి, సెప్టెంబరు 12: నేటితో గాంధి జిన్నాలు మూడు దినములు మొత్తం మీద 8½ గంటలకాలం సంభాషణలు జరిపియున్నారు. ఇరువురకు ఉభయులు ఎట్టి నిర్ణయమునకు వచ్చినట్లుగాదు. పత్రికా ప్రతినిధులు ఒత్తిడికి అధికంగవున్నప్పుడు బిర్లా భవనమునందుండిగాని జిన్నాగారి భవనమునందుండిగాని ఈ సంభాషణలకు సంబంధించిన వివరం బయటికూడ తెలియవచ్చుట లేదని యునైటెడ్ ప్రెస్ విలేఖరి తెలుపుచున్నాడు. బ్రిటిషు, అమెరికా ఆస్ట్రేలియా పత్రికల ప్రతినిధులు భారత పత్రికల ప్రతినిధులు మొత్తం 75 మంది గాంధిగారున్న బిర్లాభవనము జిన్నాగారి బంగాలా మధ్య దినమూతయు కాలం గడుపుచున్నారు. ఓరికతో వేచియుండవలయునను పీతము వీరికివ్వబడుచున్నది. ఇకముందొక్క దినములవరకు కనీసం నెలరోజులవరకు ఈ సంభాషణలు సాగునని బిర్లాభవనములో ఒకరు నేడు ఒకపత్రికా ప్రతినిధికి చెప్పిరి.

గాంధిగారు అలసియుండిరి

నేడు జిన్నాతో సంభాషణ ముగించి గాంధిమహాత్ముడు వెలుపలికివచ్చినపుడు వారు చాలా అలసినట్లు కనపడిరి. కాని పత్రికా ప్రతినిధులు సమీపించగనే వారికి సహజమగు చిరునవ్వు ముఖంలో మరల వికసించెను. "రెండుదినములు నుండి తిండిలేక ఇక్కడ నానాతిప్పలు పడుచున్నాము. మారు మీరు చెప్పకగిన విషయ మేమిలేదా" అని పత్రికా ప్రతినిధి ప్రశ్నింప గాంధిమహాత్ముడు జిన్నా పైపునకు చెయ్యిచూపెను. పత్రికా ప్రతినిధులు జిన్నాగారి నీప్రశ్న నడుగ లేపటి దినం మరల సంభాషణలు జరుగునని—ముక్తసరిగవారికి జవాబు చెప్పిరి.

భగ్నమైన సర్వ బ్రిటిషు యత్నం?

సర్ నూన్ ఇండియా రాక రహస్యం

పాట్నా నుంచి వెలువడే ఇండియన్ నేషనుపత్రిక ఈక్రింది కథనమును ప్రకటించింది.

గాంధి-రాజప్రతినిధి ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రచురణకావడం, వెంటనే గాంధి-జిన్నా సమావేశం వాయిదాపడడం చూస్తే సర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు బ్రిటిషు ప్రభుత్వంనుండి లీగ్‌కు కొన్ని ప్రతిపాదనలు తెచ్చారనీ, గాంధిజీ-జిన్నాగారడిగిందంతా ఇవ్వకపోతే, అప్పుడు జిన్నాగారు బ్రిటన్ వైపు అడ్డులు చాచేలా చేయడానికే బ్రిటిషు ప్రభుత్వం సర్ నూన్‌గార్ని ఇండియాకు పంపిందనీ బొంబాయి కాంగ్రెసు వర్గాలు భావించుచున్నారు. గాంధిజీ సూచనల గురించి అన్నడే ఫిరోజ్ ఖాన్‌గారు జిన్నాగారితో సంప్రతించారని న్యూఢిల్లీ వాత్తలు తెల్పుచున్నవి

బిర్లాభవనంలో ఏర్పాట్లు

1 వ పేజీ తరువాయి

డంలేదు. గడచిన రెండు దశాబ్దాలుగా బొంబాయి వాణిజ్యవర్గాలు ఎక్కువగా కాంగ్రెసుకు తోడ్పడుతూ వున్నందున ప్రస్తుతవైఖరి కొంత కలవరానికి కారణం కావచ్చు వీరందరూ నిజాయితీయిన హిందువులు. వీరు పాకిస్తాన్ సిద్ధాంతాన్ని ఆవేశంతో ఎదిరిస్తారు అయితే, ఈ దశాబ్దం కాంగ్రెసుపై ఆటే ప్రాపకం కలిగివుండేదు. కారణం మరేమీ లేదు. 1942 ఉద్యమంలో వీరు యెవ్వరూ గుర్తువుంచుకోగల పనల నేమీ చేయలేదు. ఆ ఉద్యమంలో వీరెవ్వరూ తీర్థయాత్రా వహించలేదు. వీరందరికీ స్వంత వ్యాపారాలే చాలా వున్నాయి. వాటితోనే వారీస్థితి మునగానాం, తేలనాంగావుంది. బంగారం ధరలు పడిపోవడంతో చాలామంది గిలేబెబ్బతిన్నారు. కంట్రోలు పూర్వం వస్తూవున్న లాభాలు ఇప్పుడు లేకుండా పోయినవి. కస్తూరిబా జాతీయ స్మారకనిధిలాంటి ధార్మిక ఉద్యమానికి బొంబాయిలో విరివిగా విరాళాలు రాలేదంటే అది కాంగ్రెస్ సాధారణాశయాల యెడ విశ్వాసం తగ్గిందని సూచించు. నేటి సంపద కృత్రిమస్వభావాన్నే అది చాటుతుంది.

జిన్నాగారి ప్రవృత్తి

జిన్నా సాహెబ్‌గారి మానసిక సంపత్తిలో సంస్కృతికి తావులేదు ఆపత్రికా విలేఖరులమాట ఇంటికి రానవసరంలేదు. అవసరమైనే, అప్పుడు ఒక అధికార ప్రకటన గావింపబడునని జిన్నాగారుచేసిన ప్రకటనలు పత్రికాప్రతినిధుల కాగ్రహకారణమైంది. అయితే జిన్నాగారినుండి ఇలాంటివాటికి అంతా అలవాటుపడినారు గనుక ఈ వైఖరి ఎవరికీ ఆశ్చర్యాన్ని కలిగించలేదు. కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాలప్పుడూ

బొంబాయి ప్రేలుళ్లు

విచారణ సంఘముపారి నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: గత ఏప్రిల్ 14 తేదీన బొంబాయి రేవులో జరిగిన ప్రేలుళ్ల విషయమై విచారించుటకు ఒక కమిషను ఏర్పరుపబడియుండెను. ఈ కమిషనువారు సమర్పించిన ప్రథమ నివేదికలో సదరు ప్రేలుళ్ళకు 5 కారణములు తెలుపబడినవి. ఈ ఉత్పాతమునకు పూర్వమును, ఈ ఉత్పాతము జరుగుచున్న సమయమునకు చర్య గైకొనుటలో జరిగిన 14 లోపములను విచారణ సంఘమువారు ఉదాహరించుచున్నారు.

"ఎస్.ఎస్. ఫోర్ట్ స్టీకైన్" నావపై జరిగినట్టియీ 2 ప్రేలుళ్లలో ఏప్రిల్ 5 బ్రిగేడు, డాక్ పరివారు మున్నగు ఉద్యోగియులలో 231 మంది చనిపోయిరి. 475 మంది గాయపడిరి. 501 మంది సివిలియనులు మరణించిరి. 2408 మందికి ఆసుపత్రులలో చికిత్స జరిగెను. అనేక లక్షల పౌండ్ల ఆస్తి ధ్వంసమయ్యెను. ఆ స్థితిమునకు సంబంధించిన లెక్కలను ఖేమూకంపెనీల ఉపసంఘమువారు తనిఖీ చేయుచున్నారు. ఈనష్టమునకు గాను ఖేమూకంపెనీలు కొన్ని సందర్భములలో 100 కి 15 నుండి 20 వంతుల వరకు పరిహారము సంగిరి. ఇదిగాక నష్టపరిహారము సంగు బాధ్యతను ప్రభుత్వమువారు కనిపించుచున్నారు.

5 కారణములు

ఈ క్రింది 5 కారణములవల్ల ప్రేలుళ్లు జరిగెనని కమిషనువారు తెలుపుచున్నారు. (1) యుద్ధము జరుగుచుండుటచేత ప్రేలుడు ద్రవ్యములు మందు గుండు సామగ్రితో నిండిన నావలను రేవులోనికి తీసికొనివచ్చు ఆచారము (2) కరాచీలో నావపై మందు గుండు సామగ్రి, ప్రేలుడు సామగ్రికి క్రిందిభాగమునను, పైభాగమునను ప్రత్తి పేర్చుట (3) ప్రమాదవశమున ప్రత్తి రిప్పంటుకొనుట (4) అత్యంత విషమస్థితిని అప్పుడు అధికారములో నున్నవారు మంటలు ప్రారంభము కాగానే గ్రహింపకపోవుట; మంటలు ప్రారంభము కాగానే వాని నార్పుటకు గాని, మరే విధముననైనను ఉత్పాతమును తొలగించుటకుగాని అధికారులు చురుకుగా పనిచేయకపోవుట; (5) అగ్నిప్రమాదము జరిగిన సమయమున ఉత్తరులనొసంగి, వివిధశాఖలవారి పనిని సమన్వయముచేయు కేంద్ర కార్యకర్తగు లేకపోవుట.

ద్రోహబుద్ధితో, బుద్ధిపూర్వకంగా ఓడకు నిప్పంటించు నవకాశ ముండెనని తలప వీలులేదనియు, ఓడలోనివారు త్రాగిన సిగరెట్టునో మండుచున్న నిప్పుపుల్లనో అజాగ్రత్తగా పడవేయుటవల్ల ఈ ప్రమాదము జరిగియుండునని విచారణ సంఘమువారు తలచుచున్నారు.

స్టోర్ట్ స్టీకైను నావ 1395 టన్నుల ప్రేలుడు ద్రవ్యములతో బొంబాయి రేవులోనికి వచ్చెను. కాని నావలో ఉపద్రవకరమగు ప్రేలుడు సామగ్రి యున్నదని సూచించుటకు ఎట్టి జండా ఎగురవేయబడలేదు. మొదట ఎండు చేపలను నావలోనించి తీసివేయించవలెనను ఆతురతతో ప్రేలుడు సామగ్రి పెట్టనేది పిదేయవలసినదైనను, 24 గంటల వరకు దానిని దింపలేదు. నావలో మంటలు లేచినట్లు కనుగొన్నప్పుడు స్టీమ్ ఇంజెక్టర్లను ఉపయోగింపవలెనను ఆలోచన యెవ్వరికీ తట్టలేదు. ఇట్లు చేసియుండినయెడల మంటలు ఉజ్జ్వలింపకుండా ఉండెడివి పంపుల ద్వారా నావలోనికి నీరు కొట్టి - అని విచారణ సంఘమువారు చెప్పుచున్నారు.

అశ్రద్ధవల్ల నష్టము

నిప్పంటుకొన్న 40 నిమిషములకే ప్రేలుడుసామగ్రితో నిండియున్న ఒక నావ మండుచుండెనని ఫైర్ బ్రిగేడువారు చెప్పినను, ప్రారంభమునుండి నిప్పు యెచ్చుట అంటు కొనెనో కనుగొని, దాని నార్పు ప్రయత్నములు జరుగలేదు. నీటిసమంపుచేయుటవల్ల మండుచున్న ప్రత్తినీటిమీద తేలి, ఉష్ణము హెచ్చి ప్రేలుడుద్రవ్యములు అంటుకొనుటకు కారణభూతమయ్యెను. ఈ ప్రేలుడువల్ల నిప్పు చల్లార్చు దళములోనివారు చాలమంది మరణించిరి. వారి యంత్రములు నాశనమయ్యెను. ఈ కారణముచేత తరువాతి జరిగిన ప్రేలుళ్లవలన డాకులలోని కిని, పరిసరనివాస ప్రాంతములలోనికిని మంటలు వ్యాపించినప్పుడు వాని నార్పుటకు తగినంత సిబ్బంది లేకపోయినది.

మొదటి ప్రేలుడు జరిగిన సమయము వరకు రేవువ్యాపారముల పద్ధతిన్ను పోలీసులు బ్యాసులను తనిఖీచేసి, మనుష్యులను నర్లకుండ ఆటంకపరిచిరని సూచించి విచారణకర్తలు తమ నివేదికలో యిట్లు చెప్పుచున్నారు: మొదటి ప్రేలుడు జరిగినప్పుడు ఫైర్ బ్రిగేడు వారు చాలదగ్గరగా నుండి ఓడ నావి కలు రేవువ్యాపారముద్ధ గంపికి. ఇతర నావలలో పనిపాటలు యథాప్రకారము జరుగుచుండెను. చాలమంది భారతీయులు ఓడలలోను, డాకులలోను పనిచేయుచుండిరి. ప్రేలుడువల్ల ఓడనుండి ఎట్లుగా కాలిన లోహము చాల దూరమునకు వచ్చి పడి చాలమందిని బలిగొనెను. ప్రత్తి,

మహాత్ముని పై సంపూర్ణవిశ్వాసము

పంజాబు కాంగ్రెసువాదుల సభలో ఏకగ్రీవ తీర్మానము

అమృతసర్, సెప్టెంబరు 10: మహాత్ముని నాయకత్వమందు సంపూర్ణవిశ్వాసాన్ని పునస్థాపన చేస్తూనూ, కాంగ్రెసుచేసిన ఒడంబడికద్వారా రాజ్యాంగ ప్రతిష్ఠాపనను అంతముచేయవలెనని ఆయన చేపట్టియున్న ఉద్యమంలో ఆయనకు సంపూర్ణ సహాయం చేయుటకు ప్రతిజ్ఞ గావిస్తూనూ ఒక తీర్మానం నేటి పంజాబు కాంగ్రెసు నాయకులైన డాక్టరు యస్. కె. కిచ్లూగారి ఇంటివద్ద సమావేశమైన పంజాబు కాంగ్రెసువారుల మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. స్త్రీలూ, పురుషులూ కలిసి దాదాపు 300 మంది కాంగ్రెసువాదులు ఈసభలో పాల్గొన్నారు. కిచ్లూగారే అధ్యక్షస్థానం అలంకరించారు.

సూరత్ జిల్లాబోర్డు రద్దు

సూరత్, సెప్టెంబరు 12: బొంబాయి ప్రభుత్వమువారు సూరత్ జిల్లాబోర్డును యూడేడ్లవరకు రద్దుచేసి, బోర్డువారు చేయుపనులను నిర్వహించుటకు డెప్యూటీ జిల్లా కలెక్టరును ప్రధానగారిని నియమించిరి.

బోర్డు పని చేయుట మానుకొనవలెనని కాంగ్రెసుపార్టీవారు తెచ్చిన తీర్మానము గత ఆగస్టు 9 వ తేదీన సూరత్ జిల్లాబోర్డు సభలో ఆమోదింపబడుటచేత ప్రభుత్వమువారు ఈ చర్య గైకొనిరి. (అ. ప్రె)

"ప్రతాప్" సంపాదకుని అరెస్టు

లాహోరు, సెప్టెంబరు 11: లాహోరులో "ప్రతాప్" అను దేశభాషా దినపత్రికా సంపాదకుడు శ్రీలాల్ వజీర్ చంద్ గారిని, సెప్టెంబరు 7 వ తేదీ పత్రికలో ఆక్షేపణీయమైన వార్తలను ప్రచురించారనే నేరారోపణతో, దేశరక్షణ నిబంధనలలోని 36 వ నిబంధన క్రింద అరెస్టు చేసిరి.

ఓడలోనుండి వచ్చు యితర మందుచున్న పదార్థములు ఓడల మీదను, పాకల మీదను పడి మంటలను వ్యాపింపజేసెను.

27 నిముషము లైనతర్వాత మొదటి డాకులోని యొక్క నావకు గలుగజేసిన రెండవ ప్రేలుడు జరిగెను. 66 గురు ఫైర్ మెన్లు మరణించిరి. 83 గాయపడిరి. ఈ ప్రేలుళ్ళ కారణములను గూర్చియు మంటలను చల్లార్చుటలో జరిగిన లోపములను గూర్చియు నివేదిక వివరించుచున్నది.

ప్రభుత్వ ప్రకటన

నివేదికతోబాటు ఇండియా ప్రభుత్వమువారు ఒక ప్రకటన గావించిరి. ప్రేలుళ్ల కారణముల విషయమై విచారణసంఘమువారు గావించిన నిర్ణయములను ప్రభుత్వమువారు అంగీకరించుచున్నారు.

ఇట్టి ఉపద్రవములు మరల జరుగకుండ చేయుటకు నిబంధనల మార్పు మూలకంగా గైకొనబడిన చర్యలు నన్నిటిని వారు వివరించుచున్నారు. యుద్ధవాణా మంత్రి వర్గమువారు, శాంతి సమయమున ప్రత్యేక లాభములను పొందగోరువారికి లొంగిపోయి, భారతదేశ రేవులలో యితర సరుకులను గూడ యెక్కించుకొను చుండిరని విచారణ సంఘమువారు గావించిన సూచన సరియైనది కాదని ప్రభుత్వమువారనుచున్నారు. కరాచీలో ప్రత్తి మున్నగు వాణిజ్య సరుకులనెక్కించుకొన్న సందర్భమున ఈ సూచన గావింపబడినది. ఒక భారతదేశ రేవునుండి మరియొక భారతదేశ రేవుకు వెళ్లు నావలలో జాగావున్నయెడల యితర వాణిజ్య సరుకులనుగూడ యెక్కించుకొనవలెనని మంత్రివర్గ ప్రతినిధులకు ఉత్తరువులు గావింపబడెనియు, ఓడకంపెనీల వారు లాభాలకై చూచుటలేదనియు ప్రభుత్వమువారనుచున్నారు. మార్పుమారినట్ల నియమ నిబంధనలలో రెండవ త్రోసిరాజుచేసినిరని గావింపబడిన ఆరోపణ గూడ యథార్థము కాదనియైనది కాదని ప్రభుత్వమువారనుచున్నారు. అ. ప్రె.

విచారణ సంఘము - విచారణాంశములు

ఈ ప్రేలుడు గత ఏప్రిల్ 14 తేదీన జరిగెను. విచారణసంఘమును మే 2 తేదీన గవర్నరు జనరలు నియోగించెను. దీనికి బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ లియోనార్డు స్టోన్‌గారు అధ్యక్షులు. పాట్నా హైకోర్టు న్యాయమూర్తి ఎస్. టి. దేశాయి ఐ. సి. ఎస్ (గ్లాస్గో) రీయర్ అడ్మిరల్ సి. ఎన్. హాలెండు గారు (రాయల్ నేవీ అధికారి) సభ్యులు.

ఈ అగ్నిప్రమాదమునకు, ప్రేలుళ్లకు కారణమేమి? ఈ ఉత్పాతమునకు పూర్వము, అది జరుగుచున్న సమయమున, జరిగిపోయిన తరువాత అగినదర్యలు గైకొనబడెనా? అను విషయములనుగూర్చి విచారించి నివేదిక నంపవలెనని విచారణసంఘం కోరబడెను. దేశ భద్రతకు సంబంధించిన కారణములకుగాను విచారణ రహస్యముగా జరిగెను.

భారతదేశంలో బ్రిటిషు ఆర్థికాధిపత్యము

యుద్ధానంతర విధానం గూర్చి అమెరికన్ వ్యాఖ్య

న్యూయార్కు, సెప్టెంబరు 9: బ్రిటను పారిశ్రామికంగా పెద్ద దేశంగా నిలబడేటట్లు చూచే బాధ్యత అమెరికాసామ్రాజ్య వర్గమువారి ఆధారపడి, బానిస భారతదేశమును స్వలాభముకొరకు ఉపయోగించకుండా, బ్రిటను యథాధిగా పెద్ద పారిశ్రామిక దేశంగా నిలబడేటట్లు చూచే బాధ్యత అమెరికా వహించవలెనని వ్రాయుచు అమెరేసియా అను పత్రిక ఇట్లు వ్రాయుచున్నది: అయితే ఏళ్ల తరబడి బానిసత్వం అనుభవించటంవల్ల వచ్చిన నిస్సహాయతను పురస్కరించుకొని ఏ దేశమునకు విజయమువల్ల లభించిన ప్రయోజనములను పొందకుండా బ్రిటను ప్రవర్తించ కూడదు. ఇంకా ఆ దేశంలోని పెద్ద వర్గాలను పీడించుచున్న 19 వ శతాబ్ద మనో వికారాలను ఇంగ్లండు వదలివేయవలసియున్నది. క్రిప్సు విధానము భారతదేశానికి స్వచ్ఛమైన స్వాతంత్ర్యమును ప్రసాదింపలానిదన్న మాటలను మాని వేయవలెను. ప్రపంచ భద్రతకు, శాంతికి, అభివృద్ధికి అవసరమైనట్లుగా సహకారము చేసినదనన, ప్రపంచానికి ముఖ్యంగా అమెరికాకు, బహిరంగంగా చెప్పవలెను అపుడే భారతదేశం ఆర్థికంగా అందరికీ అనుకూలముగా ఉండుకు. యుద్ధానంతరము బ్రిటను మనుగడకన్న ఎక్కువగా ఎనుముతులమీద ఆధారపడవలసియున్నది. భారత ఆర్థిక భవిష్యత్తును అమెరికా తదితర దేశములవారి ఆర్థిక విధానమును అనుసరించి నిర్ణయించును." బ్రిటనకు రెండేమార్గాలున్నాయి. సామ్రాజ్యాంతర్గతంగా ప్రిఫరెన్సియల్ ఒడంబడికలు చేసికొనవచ్చును. దాసికమగుణమైనట్లు సామ్రాజ్యేతర దేశములతో బార్టరు (సరుకులను యిచ్చి పుచ్చుకొనుటం) ఏర్పాటులను చేసికొనవచ్చును. కలోనియలు విధానమునకు, ఇండియాలు ప్రిఫరెన్సుకు స్వస్తిచెప్పి, వెనుకబడిన జాతులు వారికి సహాయము చేయుటలో బాధ్యతవహించి, విశాలమైన ఆర్థిక విధానములో నేరవచ్చును. కాని చివరిపద్ధతి అవలంబించటానికి అమెరికా సహాయము బ్రిటనకు లేకుండా సాధ్యపడదు. అంటే భారతదేశం ఎడల బ్రిటను వైఖరి అమెరికా చేయదలచిన సహకారాన్ని బట్టి ఉంటుంది."

"ప్రస్తుతం అమెరికాకు అన్నిసంపదం బ్రిటనుకన్న ఎక్కువగా ఉన్నదనియా, కాబట్టి వర్తకానికి తనతో బ్రిటను పోటీ దేయమనటం సమంజసమని పోటీ చేయమనడం కాదు. అందుకని వ్యాపార ప్రపంచంలో బ్రిటనకు ఏ విధమైన ఆటంకాలేకుండా ప్రపంచార్థికవిధానమును ఒకదాని నేర్పరచుట అమెరికా బాధ్యత అయిఉన్నది." అని ఈ పత్రిక వ్రాసినది

నౌయకుల విడుదలకు కామన్‌వెల్తు పక్ష విజ్ఞప్తి

లండను, సెప్టెంబరు 11: నౌయకులను నిర్బంధమునుండి వదలి వెంటనే జాతీయ ప్రభుత్వస్థాపన ఏర్పరుచవలసినదని, కామన్‌వెల్తు పక్షమువారు, తమ ప్రకటించిన చిన్నపుస్తకములో తెలియజేయుచున్నారు. 1944-45 సంవత్సరములకు తమ పార్టీ కార్యక్రమమును ఉద్ఘాటించుచూ ఈ పుస్తకము ప్రకటింపబడింది పుస్తకంలోఉన్న 125 పేజీలలో నూచాలాభాగం భారతదేశం గురించి చర్చించబడినది. కాంగ్రెసు కోరుకున్న స్వాతంత్ర్యమాక్కు బలపరచి ఈ క్రింది సూచనలను చేయుచున్నాడు "శాంతియుతమైదీలందరిని విడదలచేయవలెను. గవర్నరు శాసనసభలు తిరిగి పనిచేయవలెను. కేంద్ర ప్రభుత్వాధికారములను జాతీయప్రభుత్వపరమొర్పవలెనయా, కేంద్రశాసనసభలోని పెద్దపార్టీ నాయకుడు ప్రభుత్వమును ఏర్పరచవలెను తేనిఎడల 11 రాష్ట్ర ప్రధానమంత్రులు ఎన్నుకొనిన ఆతడు ప్రభుత్వమును నిర్మించవలెను. భారతీయులు పాశ్చాత్య పార్లమెంటరీ ప్రభుత్వమును అనుసరించి ప్రభుత్వమును ఏర్పరచుకొనెదరో లేక వారి దేశపంచాయతీపద్ధతి ననుసరించి నిర్మించుకొనెదరో అన్నది భారతీయులకే వదలివేయవలయును. అలా ఏర్పడిన ప్రభుత్వముతో సరిసమాన హోదాతోనే బ్రిటను జరుపబడక కావించుకొనవలెను. అంటే కాక సంస్థానాధీశులు కూడ వారంతట వారే భారత ప్రభుత్వముతో ఒడంబడికకు రావలెనని కూడ బ్రిటన్ ప్రకటించవలెను". యు. ప్రె.

స్విట్జర్లాండు జర్మనీలకు బెడిసింది

లండన్, సెప్టెంబరు 11: స్విట్జర్లాండు జర్మనీల మధ్య రైళ్ల రాకపోకలు నిజానికి నిల్చిపోయినవి. జర్మనీ నుండి యిక్కడికి వచ్చే రైళ్ల నిండా సుంగాలు మొదలైన పొడైన సరకు వస్తున్నది. అని స్విస్ రేడియో వార్తలు తెల్పుచున్నవి.

అంతర్జాతీయ ఆర్థిక నిధి

భారత వాణిజ్యసంఘపీఠాసం

బొంబాయి, సెప్టెంబరు 12: భారత వాణిజ్య సంఘమువారు నిన్నసాయంత్రం సమావేశమై అంతర్జాతీయద్రవ్యనిధిమీద తామవలంబించవలసిన వైఖరినగూర్చి చర్చించారు. బ్రెటన్ వుడ్సు సభ అనధికారప్రతినిధిగా వెళ్లిన ప్రొఫెసరుగారి ప్రసంగం విన్నాక సభ పూర్తిగా వారాలు ప్రభుత్వమువారు పూర్తిగా ప్రకటించాలనీ, అని లభించే దాకా ఆయా సంస్థలలో భారతదేశం పాల్గొనకుండా చూడాలనీ కమిటీవారు నిర్ణయించారు. సామ్రాజ్యవాదులు నిర్బంధాలలో భారతదేశపు ధియంతృత్వంతో తెలుపవలసిందనీ త్వరలోనే యుద్ధం ముగిసేసమయం రానున్నందున బ్రిటిషుప్రభుత్వస్థితి మారినందున, దాన్ని రద్దు చెయ్యటానికి ప్రభుత్వాన్ని కోరటానికి సభవారు నిర్ణయించుకున్నారు. డాలరు నిల్వలను ఒకపద్ధతిని జమకట్టి ఆడబ్బు భారతదేశానికి ఉపయోగించేలాగున ఒక ప్రత్యేక లెక్క వుంచవలసిందనీ కోరదలచుకున్నారు.

అహార సలహాసంఘము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: కేంద్రశాసన సభయొక్క అహార సలహాస్థాయి సంఘ సమావేశము నేటితో ముగిసినది. ఈ సమావేశములో, ఇండియాకు ఈ సంవత్సరము, 1500000 లటన్నుల అహారధాన్యాలను, దిగుమతి సంపత్సరములో అప్పటి ఆపద రాన్ని బట్టి దిగుమతి చేయించవలసిందని భారత ప్రభుత్వమువారు బ్రిటిషు ప్రభుత్వాన్ని బత్తిడి చేయాలని ఒక తీర్మానం గావించిరి. వివిధ రాష్ట్రాలలోని అహార పరిస్థితులను కూడా యీ కమిటీ చర్చించినది.

మాలవ్యాగారి అస్వస్థత

అలహాబాదు, సెప్టెంబరు 11: శ్రీ మాళవ్యాగారు యీ వేళ స్వస్థత నొందారు. జ్వరంకూడా పూర్తిగా తగ్గిపోయినది. వీరు గత శనివారం నుంచి అస్వస్థతగా నున్నారు.

శరణార్థులకు టర్కీలో ప్రవేశంలేదు

అంకారా, సెప్టెంబరు 11: టర్కీలో తలదాచుకుందామని టర్కీ సరిహద్దులు దాటి లోపలికివచ్చే శరణార్థులకు ప్రవేశమివ్వకూడదు టర్కీ ప్రభుత్వం నిర్ధారణ చేసుకున్నట్లు నేడు (సోమవారం) రాత్రి అంకారా రేడియో ప్రకటించింది. ఏథెన్స్, మధ్యధరా దీవులనుంచి టర్కీ పంచన దాకుందామని వచ్చే శత్రు మిలిటరీ పారశరణార్థులకు కూడ టర్కీలో ప్రవేశం యివ్వకూడదని తీర్మానించుకున్నారు.

9 జపానునౌకల ముంపు

లండను, సెప్టెంబరు 11: పసిఫిక్‌లోను, దూరప్రాంతంలోను, అమెరికను జలాంతర్గాములు, 3 పోరాట నౌకలతో మొత్తం 9 జపానునౌకలను ముంచినట్లుగా నేడు (సోమవారం) రాత్రి నౌకా దళముగారు ప్రకటించిరి.

ఇటలీలో మిత్రసేనల పురోగమనం

లండను, సెప్టెంబర్ 12: ఇటలీలో పంచు సైన్యం అష్టమ సైన్యం నేనలు లూకానగరం దాటి 3 మైళ్లు ముందుకు పోయినవనియు, గోతికు రక్షణ శ్రేణి వెలుపలనున్న రక్షిత ప్రదేశాలు కొన్నింటి స్వాధీనపరచుకొనిన వనియు ఒక ప్రకటన గావింపబడినది.

రిమినిప్రాంతంలో నేలమీద యుద్ధము చేయుచున్న సేనలకు సహాయపడువిధమున ఇటలీతూర్పు కోస్తా ప్రాంతముపై మిత్రనావలు ఫిరంగిగుండ్లవర్షం కురిపించినట్లు ఒక అధికారప్రకటన గావింపబడినది.

జర్మనులు ఉత్తరఏజియన్ దీవులను ఖాళీచేశారు

కైరో, సెప్టెంబరు 12: ఉత్తర ఏజియన్ దీవులను జర్మనులు ఖాళీ చేసిరని నిశ్చయమేనని, మధ్య ఏజియన్‌లోనికి నిర్గమించే ప్రయత్నాలలో నున్నారనీ నమ్మకమైన వార్తలు తెలుస్తున్నయి. వారు పెద్ద దీవులను వదుల్తున్నట్లు ఆధారాలేమీ కన్పించటంలేదు.

పట్టణ వార్తలు

సుపరిజనసభలో హిందీ పాఠాలు

మౌంట్‌రోడ్డు జనసభలో ఆదివారం తప్ప మిగతారోజుల్లో పుచితంగా హిందీపాఠాలు బోధింపబడుతవనీ, చేరదలచినవారు ఈనెల 15 వ తేదీలోపున చేరాలనీ అగ్రసైజరు వ్రాస్తున్నారు.

హిందీ వారోత్సవాలు

అక్టోబరు 1 వ తేదీ నుంచి వారం రోజులు, హిందీ వారోత్సవాలు జరుగుతాయి. వివరాలు తెలుసుకొన గోరువారు హిందీప్రచార సభ మాంబళం ఆఫీసులో గాని, తంబుచెట్టివీధి నెం 5 ఇట్లోగాని తెలుసుకోవచ్చు.

రాజపతినిధిపద్దకు సంస్థానాధీశ్వరుల రాయబారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: సంస్థానాధీశ్వరుల రాయబారవర్గము సెప్టెంబరు 15, 16 తేదీలలో రాజప్రతినిధిని కలుసుకుంటారని తెలియవచ్చింది. సంస్థానాధీశ్వరులు ఛేంబరుయొక్క స్థాయిసంఘము సెప్టెంబరు 17, 18 తేదీలలో సమావేశమౌదురు

(ఈవిషయమై సమగ్రమైన మాన్యూఢిల్లీ విలేఖరి నివేదిక నిన్నటిపత్రికలో ప్రకటించాము.)

ప్రజాప్రభుత్వమే పునర్నిర్మాణం జరిగించాలి

బొంబయి, సెప్టెంబరు 12: బొంబయి రాష్ట్ర గ్రామాభివృద్ధి బోర్డు సమావేశంలో దీర్ఘకాలం బొంబయి రాష్ట్ర పునర్నిర్మాణమును గూర్చి చర్చజరిగింది. అడ్వయిజరు సర్ హెన్రీ సైక్‌గారు చర్చను ముగిస్తూ అందుకంతో కంట్రోలు, పన్నులు వెయ్యటం అవసరమనీ అది ఒక్క ప్రజాప్రభుత్వమే చెయ్యగలదనీ చెప్పారు.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 13:

వేరుసెనగ: (531 పౌ॥ దా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషిలోవప్పు దిడో ఆలీపురం 67-8-0. 68-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1 కి రెక్కురకం స్టాకులేదు ఎస్సుపెల్లర్ సేల్స్‌టాక్సు తో నడా 155-0-0 పెంకాయ నూనె 38 పౌను గల డబ్బా 1 కి 18-8-9 కొబ్బరి రాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: కొండోరకం కొరదాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ దిరెవరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుయిగలది 11 వ రకం 190-0-0

చక్కెర: కాన్పూరు 47-5-6. 47-6-9: బంగారు, వెంటి: నవరను 1 కి (చిల్లరదర) 47-0-0 పెట్లాబంగారు తులం 70-8-0: వీరువెండి తులం 100 కి (రెడి) 129-0-0 తులం వెండి 1 కి 1-5-0.

సేల్స్‌టాక్సు, ప్రత్యేకం

నూలు ధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-14-0. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 18-7-9. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-8-6. కాయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 13-15-0. 40 నెం. కాపుడేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కాటారి మొదటిరకం (5 పౌ) 18-7-9. 60 నెం కాచ్చిన్ (5 పౌ) 18-7-9. 80 నెం, ఇతర రకాలు (5 పౌ) 25-8-6. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 37-6-6.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 12:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21-63/21.63 డిసెంబరు 21.45 / 21.45 జనవరి 21.38 / 21.38 మార్చి 21.24 / 21.25 మే 20.98 / 20.98 జూలై 20.60 / 20.60

మిడ్లింగ్ హోజరు 22.18

అక్టోబరు (గరిష్టదర) 21.65

(కనిష్టదర) 21.52

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21.52
నిన్న ..	21.35
నేటి ముగింపు వెల	21.63
నిన్న ..	21.46

సెప్టెంబరు 12: బొంబాయిధరలు:

జరిలా ప్రత్తి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
సెప్టెంబరు	400-0	400-0
వెంటి హోజరు	127-8	127-8
,,నెటిల్మెంటుబయ్యవాడ	125-14	124-14
బంగారు హోజరు	69-15-0	69-15-0
,,నెటిల్మెంటుబయ్యవాడ	69-10	69-6-0
నవరను	47-0	47-0

ఖైదీవార్కు డైమండ్ బ్రాండ్

చెన్నిస్ వజ్రములు

ఉన్నతమైన తయారీపు.

యిన్‌వెంటర్స్:

చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ,

పెద్దబజారు, తిరుచినాపల్లి

హోమోపతి పరీక్షలు

మా కాలేజీలో మనుష్య జంతువైద్యములు, నేర్పబడును. ప్రైవేటుగా చదివి పరీక్షకు కట్టవచ్చును. పూర్తి వివరములకు 4 అణాలు తపాలుచీటీ పంపుడు.

హోమోపతి మెడికల్ కాలేజి,

కింతాడకోటపాడు పోస్టు,

చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.

గ్యాస్ వెంగు పరికరములకు, కార్‌బైడ్‌కు

వెల్డర్సు

వివరములకు:—

I.B. C., Hyderabad (Dn)

DIAMOND READY DYERS

Dye your clothes at home at cheap cost in eleven fast and shining colours. Sold every where. Agents wanted at all important towns.

DIAMOND SOAP CO., Bombay No. 4

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి.వి.రెడ్డి, ప్రొప్రయిటరు, బి.రెడ్డి & కో. రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

ఇంగ్లాండుకు సిక్కుల గాయబారం

లియల్పూరు, సెప్టెంబరు 13: సి ఆర్. సూచనలపట్ల సిక్కుల ఆక్షేపణ తెలుపుటకై ఇంగ్లాండుకు త్వరలో ఒక రాయబార వర్గం పంపబడునని నేటిదినం ఇచ్చట జరిగిన అకాలి మహాసభలో సభకు అధ్యక్షత వహించిన మాస్టరు తారాసింగుగారు చెప్పిరి.

గాంధీజిన్నాగారి సంభాషణలగూర్చి మాట్లాడుచు గాంధీగారు జిన్నా నడిగిన దంతా ఇచ్చునని యు అందువల్ల వారుభయులకు రాజీ కుదురవచ్చునని యు, తమ కోరికలను బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించునట్లు చేయ ఉభయులు కారాగృహములకు వెళ్లవచ్చునని యు అందుచే బ్రిటిషు ప్రజలకు సిక్కు కోరికలను తెలుపుట అవసరమనియు తారాసింగుగారు చెప్పిరి.

భారతదేశానికి కెనడానుండి గోధుమలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: కెనడావారు భారతదేశమునకు పంప అంగీకరించిన లక్షటన్నుల గోధుమలలో ఇప్పటికి 13 వేల టన్నులు దిగుమతియైనదనియు, ఈ సరకు అంతా వైస్రాయి సహాయనిధి కార్యవర్గం ద్వారా వినియోగమగుననియు తెలియుచున్నది. (యు. ప్రె)

మదాం చాంకైషేక్‌కు ప్రెస్బిటేరియన్ ఆస్పత్రిలో చికిత్స

న్యూయార్కు, సెప్టెంబరు 11: మదాం చాంకైషేక్ న్యూయార్కు ప్రెస్బిటేరియన్ ఆస్పత్రిలో చికిత్స పొందుటకు నేడు ప్రవేశించినది. కాని, ఆస్పత్రి అధికారులు చికిత్సా విధానపు వివరాలను చెప్పలేదు.

వెన్‌చో జపాను హస్తగతమైనది

చుంకింగు, సెప్టెంబరు 12: ఇదివరలో చేకింగ్ సంధిపోర్టు అయిన వెన్‌చో జపానీయుల హస్తగతమైనదని నేటి వైనావార్త నిర్ధారణచేసినది.

కావలెను

విమానదళము డైరెక్టరేట్ జనరల్ యొక్క సివిల్ రిపేర్ ఆర్డనెన్సు సేవలలో విమానములు, యింజనల మరమ్మత్తు, ఓవర్ హాలు కనులయందు ప్రత్యేకముగా ట్రెయినింగు పొందుటకు టెక్నిషియనులు అర్జంటుగా కావలసియున్నారు.

విమానదళము, డైరెక్టరేట్ జనరల్ యొక్క ప్రత్యేక ట్రెయినింగు సెంటరులందు, ట్రెయినింగుకు, ఫిట్టర్, రిగ్గర్, ఎలక్ట్రీషియన్, టిన్, కాపర్‌స్మిత్, టర్నరు, మెషినిస్టు పనులయందు యెక్సు-లేబర్ డిపార్టుమెంటు 3 వ గ్రేడు టెక్నిషియనులు తీసికొనబడుదురు.

లేబర్ డిపార్టుమెంటు 3 వ గ్రేడు ట్రెయినీలకు సమానమైన స్టాండర్డుకు వచ్చి, యింజనీరింగ్ వర్కుషాపులో 2 సంవత్సరముల స్వానుభవమున్న మెకానిక్కులు గూడ పరీక్షనుకు, మిగతా ట్రెయినింగుకు అర్హులగుదురు.

ట్రెయినింగుకాలములో స్టయిఫెండు రు 40/- మొదలు రు 45/- వరకు యివ్వబడును. ప్రత్యేకపనితి అలవెన్సు, లేక దానికిబదులు ట్రావెలింగు అలవెన్సు బొంబాయిలోను, పూనాలోను నెలకు రు 7-8.0 ల వంతున యివ్వబడును. డైరెక్టరేట్-జనరల్ ఎయిర్ క్రాఫ్టు స్పెషల్ ట్రెయినింగు సెంటర్లలో ట్రెయినింగుకాల పరిమితి రెండు మొదలు మూడునెలలవరకు వుండును.

నిర్ణయించిన పరీక్ష ప్యాసయినతరువాత, ఎయిర్ క్రాఫ్టు, డైరెక్టరేట్ జనరల్ యొక్క సివిల్ రిపేర్ ఆర్డనెన్సు సేవనుక్రింద ఒక రిపేరుయూనిటుకుగాని, ఫ్యాక్టరీకిగాని టెక్నిషియనులు పంపబడుదురు. జీతము రోజుకు రు 2-8 మొదలు రు 3/- వరకున్ను మామూలు హెచ్చుతగ్గుల అలవెన్సున్ను యివ్వబడును.

యూనిటులోగాని ఫ్యాక్టరీలోగాని మరికొంత స్వానుభవము సంపాదించిన తరువాత, వీరి శక్తిసామర్థ్యములనుబట్టి రోజుకు రు 3/- మొదలు రు 5/-ల వరకు యెక్కువ గ్రేడు జీతమునకు అర్హులగుదురు.

వెంటనే దిగువ అడ్రసుకు దరఖాస్తులు పంపుడు.

చైర్మన్,

నేషనల్ సర్వీస్ లేబర్ ట్రిబ్యునల్,

"సుంచల్ మహల్" రెట్రెంచ్‌మెంట్ పోస్టు, మదరాసు.

న్యూ యిండియా అస్యూరెన్సు కంపెనీ లి

గాంధీజీ బలం

విమర్శకులకు కారల్ హీత్ జవాబు

లండను, సెప్టెంబరు 12: గాంధీజీ నిజస్వరూపమెరుగని వివర్తకులు కొందరు అవివేకంగా దేశ విదేశాల్లో ఆయనను గురించి చేస్తున్న నింద కర విమర్శలను చీల్చి చెండాడుతూ కారల్ హీత్ గారు ఒక ప్రకటన చేశారు. ఈయన జనక ఫ్రెండ్స్ సర్వీస్ కాన్సులుకు కార్యదర్శిగా వుండేవాడు. ఇండియాలో జరిగిన మిషనరీ కర్మకాండ కంటా ఈయనే ప్రధానాంశాన్ని భారత రాజకీయ పరిస్థితిని స్వతంత్రంగా పరిశీలించినవాడు.

ఈయన ప్రారంభమునగ్నటినుండీ ఇండియాలో దృశ్యమానమవుతున్న భారతీయ జీవితాన్ని సమీక్షిస్తూ ఆయన ఇలా ప్రకటించాడు: "బ్రిటిషువారి ప్రతిపాదనపట్లా, వారి చర్యలపట్లా గాంధీజీ ఉద్దేశ్యాలు ఎలాగయినా ఉండనివ్వండి కాని, ఆయన భారతీయుల్ను ఆమోఘంగా వెల్లడిస్తాడు అది ఎంత ఆమోఘంగా వెల్లడిస్తాడంటే, అంతతో భారతీయ నాయకుల దరూ ఆయనకు తలయొగ్గి మారుమాటాడకుండా ఆయన దారికి వచ్చేటట్టు ఆమోఘంగా వెల్లడిస్తాడు. ఇదే పరిస్థితికాదు జీవన్మర. కొన్ని కొన్ని విషయాల్లో వారిలో కొందరు ఆయనతో ఏకీభవించక- కొన్నికొన్ని కారణాల వల్ల ఆయనకు ప్రాతిపదికగా వహిస్తే వహిస్తారుగాక ఆయన తమ సాలిటీ జీవనగ్రంథానీ, ఆయన భారతీయుల్ను ఆమోఘంగా వెల్లడిస్తాడు అదే ఎంత ఆమోఘంగా వెల్లడిస్తాడంటే, అంతతో భారతీయ నాయకుల దరూ ఆయనకు తలయొగ్గి మారుమాటాడకుండా ఆయన దారికి వచ్చేటట్టు ఆమోఘంగా వెల్లడిస్తాడు. ఇదే పరిస్థితికాదు జీవన్మర. కొన్ని కొన్ని విషయాల్లో వారిలో కొందరు ఆయనతో ఏకీభవించక- కొన్నికొన్ని కారణాల వల్ల ఆయనకు ప్రాతిపదికగా వహిస్తే వహిస్తారుగాక ఆయన తమ

"జపానువారి క్రూరత్వాన్నీ, ఘోరతుచర్యలనూ, హింసాకాండనూ ఎదుర్కొనే సమయంలో గాంధీగారి పద్ధతికీ, క్రైస్తవ మిలిటరీ రాజ్యాల పద్ధతికీ పోలికకు ఆయన పద్ధతే అతీతమైనదనీ, భారతీయ స్వాతంత్ర్యానికై భారతీయులు కాని కాస్తున్న పోరాటంతో పోల్చిచూస్తే ఈ యుద్ధం ఒక విధంగా కేవలమూ ఒక ఆనవాయితీమని మనం ఒప్పుకొని తీరాలి. ఈ యుద్ధం మరోగడిస్తే ఇంకా కొన్నిరోజులు గడిస్తే గడవవచ్చు, అంతే. అదిముగిసినాకూడా భారతీయ స్వాతంత్ర్య పోరాటంమాత్రం యథాప్రకారంగానే సాగుతూ అట్లాగేవుంటుంది. ఈ లోపునే తెలివితెచ్చుకొని ఏకోటిక పరిష్కారం కుదిరిస్తే చెప్పలేనుగాని, లేకుంటే అదిపట్టేకుమీద బడినకుక్కలు కరిచిపోతూనే వుంటుంది అంతవరకూ బ్రిటిషువారు భారతదేశంలో నాథ అవిశ్వాసానికి పాత్రులుగా వుండతప్పదు. గాంధీగారి హృదయంలో పొగలు రేగుతున్న కోరికల్లా ఏమంటారంటే భారతదేశానికి తక్షణ స్వాతంత్ర్యం. స్వాతంత్ర్యంఅంటే కట్టి రాజకీయ బంధ విమోచనంమాత్రం కాదు. భారతదేశం సంపూర్ణంగా ఒక కొత్త ప్రపంచంలో పడిపోవాలి. కొత్త జీవితం, కొత్త వైశిష్ట్యం పోసుకొని ముందుకు ఉరకాలి అందులోని ప్రతివస్తువూ, ప్రతి విషయమూ మళ్లీ గుర్తుచిక్కకుండా మారిపోవాలి అంతా కొత్త ప్రపంచమై పోవాలి. యుద్ధాలూ, యుద్ధవిధానాలూ, దోపిడీపద్ధతులూ, మనుష్యుల్లో మనుష్యులనే అణచిపెట్టి వుంచడాలూ, దేశాలలో దేశాలనే తొక్కిపెట్టివుంచడాలూ నిర్మూలంగా తుడిచిపెట్టుకొని పోవాలి. అటువంటి సత్యాహింసల ప్రసారాన్నే ఆయన తన ప్రజల నాహ్వానిస్తున్నది"

ఇప్పుడు భారత రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారానికి ఆయన తన సూచనల నిలా తెలియజేశాడు: "ఈసమస్యకు పరిష్కారమే గనక కావలసివుంటే, మొట్టమొదట, భారత జాతీయవాదుల హృదయంలో హృదయం జొప్పించి, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని మళ్లీ ఒక్కసారి పునఃపరిశీలన చేయాలి. తర్వాత స్వేచ్ఛా సంప్రతింపులు సాగనివ్వాలి. గాంధీగారిని జైళ్లలో నిలయన సహచరులతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపనీయకుండానూ, జైళ్లలోని ఆ నాయకులను తెలుపలన్న కాంగ్రెసు, ముస్లిం ఇత్యాదినాయకులతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపనీయకుండానూ చేతులారా చేసికెట్టి, మళ్లీ, భారతనాయకులు తమలో తాము ఐకమత్యం పెట్టమిదట కుదుర్చుకోవలెనని చెప్పడం పద్ధతి అక్రమం. అటు తరువాతి కర్తవ్యం: బ్రిటిషు ప్రతినిధిగారు యుద్ధానంతరం నాయకులను ఆహ్వానించి వారితో సంప్రతింపులు జరపడం మిలిస్తే వారు కష్టాలా అంటారేమో? పరిష్కారసాధకుడు ఆయన గట్టిగా నిశ్చయించుకొన్నాడని గనుక వారికి నమ్మకం కేర్పడితే తప్పకుండా కష్టాలు. ఎందుకు రారు?

కృష్ణా జిల్లా జర్నలిస్టుల మహాసభ

శ్రీ వి. విశ్వేశ్వరశాస్త్రిగారి ఉపన్యాసం

బందర్, సెప్టెంబరు 12: సుప్రసిద్ధజర్నలిస్ట, జయపురం పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ కుమారి విశ్వేశ్వరశాస్త్రిగారి అధ్యక్షతను మొన్న కృష్ణాజిల్లా జర్నలిస్టుల సంఘం సమావేశమైనది జర్నలిస్టులు దైనందిన పడుపాట్లను గూర్చి ప్రస్తావించి, ఉత్తమ శ్రేణిలో రచనలను తమ జర్నలిస్టు జీవన సరణిని నడిపించడానికి ప్రయత్నించవలెనని అధ్యక్షులు హితబోధ చేసిరి.

యల్లమంచిలి రేషనింగు పదల అసంతృప్తి

యలమంచిలి, సెప్టెంబరు 12: ఈ వూరిలో సెప్టెంబర్ 15 వ తేదీ నుండి అమలులోకి రాగల రేషనింగ్ విధానాన్ని పేదలకు న్యాయం కల్గేలాగున సవరించవలెనని గవర్నరు కొక విజ్ఞప్తి పంపబడినది. ప్రస్తుతం తలపెట్టిన విధానం ప్రకారం మనిషికి రోజుకు (పెద్దవారికి) 30 తులముల (తూనిక) బియ్యం, పిల్లలకు 15తులముల (తూనిక) బియ్యం ఇవ్వడానికి కలెక్టర్ గా రంగీకరించారు. కాని గవర్నమెంట్ నౌకరితోబాటుగా ఇతర పనిపాటలవారికి మనిషికి రోజుకు అర్ధసేరు (40 తులములు) బియ్యం, పిల్లలకు ఒకొక్కరికి పావుసేరు బియ్యం కాంట్రాక్ట్ చేయవలెననీ, 8 ఏండ్లు మొదలు 12 ఏండ్ల వయసు లోపలివారిని మాత్రము పిల్లలుగా పరిగణింపవలెననీ విజ్ఞప్తిలో తెలియజేయబడినది. ఇప్పటి విధానం ప్రకారం 15 ఏండ్లవరకుకూడా పిల్లవాని క్రిందనే లెక్కగడుతారు.

చీరాలపేరాలల్లో బియ్యం రేషనింగు ముందువారంలో

చీరాల, సెప్టెంబరు 12: ప్రస్తుతం, బియ్యం సప్లయిసమస్య పరిష్కరించుటకు పేరాల చీరాల పంచాయతీబోర్డు పరిధులలోపల 'నాన్ స్టాటుటరీ' విధానము మీద బియ్యం రేషనింగు ముందు వారములో ప్రవేశపెట్టెదరని తెలియుచున్నది. ఇందుకై వలయు సమాచారమును అధికారులు సేకరించుచున్నారు.

కట్టెలు పంచదార ఉలవలు లోటు

ఈ వూరిలో కొంతకాలమునుండి పంచదార దొరికి దొరకడము లేదు. కట్టెలు గూడ చాలా డిపోలలో అయిపోయి ఖాళీ అయినవి. ఉలవలు అసలే దొరకడము లేదు. పంచదార కట్టెలు సప్లయి చేయుటకు అధికారులు ఏర్పాటు చేయుచున్నారని తెలియుచున్నది (స్వ వి)

మదనపల్లి: చౌడేపల్లి ఆర్యవైశ్యయువజనసంఘముయొక్క వార్షికోత్సవం మదనపల్లి శ్రీ యు. వి. పాపన్న గుప్తగారి అధ్యక్షతత్రింద జరిగింది. ఈ సందర్భంలో ఆ వూరిసుం కొకగ్రంథాలయం కూడా నెలకొల్పబడింది. దీనిని శ్రీ గుప్తగారు బహిరంగపరచిరి.

హిందూపూరులో ప్లేగు క్రమంగా తగ్గుచున్న సూచనలు

హిందూపురం, సెప్టెంబరు 11: హిందూపురమున ప్లేగు క్రమముగ తగ్గుసూచనలు అనుపడుచున్నవి. గతవారముకంటె ఈ వారమున చావులు చాల తగ్గినవి. ప్రస్తుతము పురములో 7 మంది ప్లేగుయిన్స్పెక్టర్లను కేంద్రీకరింపజేసి జిల్లా ఆరోగ్యశాఖాధికారి, ప్లేగుసబ్ ఇన్స్పెక్టరు, స్థానికహెల్త్ఆఫీసరుగార్లు తమస్వంతపరిశీలన క్రింద పురములోని ప్రతిముడిలోని వస్తువులనూ ఫ్యూమిగేషనుకైగా చేయించుచున్నారు. అప్పుడప్పుడు ఒక్కొక కేసు జరుగుచుండినా, ఎలుకలు పడడము నిలువకపోయినా, కేసులు కలుగుచున్నసంఖ్య నుబట్టి ప్లేగు తగ్గుముఖము పట్టినదనే చెప్పవచ్చును. ఇదివరకు మొత్తము 64 మంది చనిపోయిరి.

ప్లేగు హిందూపురము చుట్టుప్రక్కల కొట్నూరు, శ్రీరంగరాజపల్లె, చిలమత్తూరు మొదలగు పల్లెలలో కూడ వ్యాపించినది గాని చావు లెక్కువగలేవు. ఆరోగ్యశాఖవారు వలసిన ప్లేగునివారణ కార్యములు వెంటనే చేయుచున్నారు (స్వ.వి.)

రాగల కాలంలో భారతదేశము పడబోయే వైపుకు స్నేహదృష్టులే ప్రసరిస్తుందో, లేక మళ్లీ తన మామూలు ప్రజాహితోద్యమంలో యథాప్రకారంగా పడిపోయి, హృదయ వేదనను, చిత్తక్షోభనే ప్రదర్శిస్తూ, ప్రగతి శీలమైన చైనాతోనూ ప్రాత్త జపానుతోనూ చేతులు కలిపి యాత్ర సాగిస్తుందో తెలియకుండా వున్నది. రోజులు విషమ పరీక్షకు పడినవి. మన సామ్రాజ్యవాదు లేమో ప్రమాదకరమైన బీజాలనే ఇంకా నాటుతూ కూర్చొన్నారు."

ఉత్తమనాటకనిర్ణయం

ఆం. నా. కళాపరిషత్తు తీర్మానం

తెనాలి, సెప్టెంబరు 12: శ్రీ కయ్యూరి యువరాజుగారి అధ్యక్షతను ఇక్కడ జరిగిన ఆంధ్రనాటక కళాపరిషత్ కార్యవర్గం క్రింది తీర్మానాలను గావించింది:

1. కీ॥ శే॥ ము జులూరి కృష్ణారావుగారి అకాలమరణమునకు సభవారు చింతించుచు వారి కుటుంబమునకు తమ సానుభూతిని ప్రకటించడమైనది.

2. ఏలూరి పురవాసులు తమ కర్పించిన రు. 1000-0-0 ల విలువగల షీల్డును నాటక ప్రదర్శనపు పోటీల నిమిత్తం ఆంధ్రనాటక కళాపరిషత్తునకు సమర్పించిన నటకావతంస శ్రీకాశను నరసింహారావుగారికి తమ కృతజ్ఞతను తెలియజేయుచు షీల్డును సంతోషపూర్వకంగా స్వీకరించుచు ఈ సభవారు తీర్మానించుచున్నారు.

3. పరిషత్పక్షమున ఉత్తమ నాటక రచయితను బహూకరించుటకు, ఆ బహూకరణ వ్యయమును భరించుటకు వాగ్దానమిచ్చిన పరిషద్ధ్యక్షులు శ్రీ ఉయ్యూరు కుమారరాజా వారికి యీ సభవారు తమ కృతజ్ఞతను తెలియజేయుచు తీర్మానించుచున్నారు.

పరిషత్తు భావి కార్యక్రమము

4. పరిషత్తు భవిష్యత్కార్యక్రమమును గురించి శ్రీ కొండవుది గోపాలరాయశర్మగారు ప్రవేశపెట్టిన ఈ క్రింది విధానమును ఆమోదించిరి.

(ఎ) ఆంధ్రదేశములోను, రాష్ట్రేతరాంధ్రంలోను గల నాటకసంఘముల నన్నిటికి వెస్వెటనే పరిషత్తులో సభ్యత్వము నైకొని పరిషత్తునకు సర్వతోముఖముగ బలముచేకూర్చవలసినదిగా ఈ సభవారు కోరుచున్నారు.

(బి) పరిషత్తులో సభ్యత్వము గల సంఘము లే పోటీలో పాల్గొనునే హక్కు కలిగి వుంటవి. 1942 లో గాని, తరువాతగాని ప్రకటించబడిన నాటకములనే తీసుకోవలెను

లోగడ ఎక్కడనైనా గాని వకసారి ప్రదర్శించబడిన నాటకమును తిరిగి ప్రదర్శించవచ్చును. చాలా సంఘములు పోటీలో పాల్గొనగోరిన జిల్లాలవారిగా జోనల్ పద్ధతి ననుసరించి (మండలిక) ఆయా జిల్లాలలోని సంఘములకు ఆయా జిల్లాలలో పరిషత్కార్యకర్తలు నిర్ణయించిన పూర్వపోటీలు జరిపి పరిషత్కార్యవర్గంవారు నిర్ణయించిన న్యాయమూర్తులను నియమించి ఆ జిల్లాలలో ఉత్తమ ప్రదర్శనమిచ్చిన సంఘమును నిర్ణయించవలెను. ఆయా నాటకరచయితలు తమ నాటకప్రతులను పరిషత్కార్యకర్తలకు పంపవలెను. ఈ పరీక్షా స్థానములకు పరిషత్తు కార్యవర్గసభ్యులలో వకరిని అధికారచిహ్నముగా పంపవలెను. అక్కడ వచ్చిన ధనలాభమును పరిషత్తు నిధిక్రిందికి తీసుకోవలెను. ఈవిధముగా జిల్లావారిగా జయమొందిన సంఘములు తమ తమ నాటకములను పరిషత్సమావేశమున ప్రదర్శించవలెను. పరిషత్కార్యకర్తలువారు యావదాంధ్రంలో ప్రఖ్యాతులైన కవులనుటని, విమర్శకుని, న్యాయమూర్తులుగా వుంచి ఉత్తమ ప్రదర్శనమిచ్చిన సంఘమునకు, ఉత్తమ నాటకమునకు బహుమతులిప్పించవలయును.

నాటక నిర్ణయము కష్టమైనబహుమానమును పంచవచ్చును.

(5) ఈ పై విధానములు ఆచరణలోకి తెచ్చుటకయై తగు చర్యలను తీసుకునే దుకు సర్వాధికారములను అధ్యక్షుని కిస్తూ యీ సభవారు తీర్మానించుచున్నారు స్వ వి.

తెలుగు తాలూకాలు

తెలుగుదేశంలో కలపాలి

శ్రీకాకుళం పౌరసభ తీర్మానం

శ్రీకాకుళం, సెప్టెంబరు 12: జయపురం, బోరాపుట్టి, నవరంగపూర్, పర్లాకిమిడి, కణుపురం, బరంపురం, ఛత్రపురం తెలుగు తాలుకాలను వేగం తెలుగుదేశంలో కల్పవలెననీ, ఉత్తర దక్షిణ విశాఖ (రివిన్యూ) జిల్లాలను వేరుచేసి శ్రీకాకుళాన్ని ఉత్తర విశాఖ ముఖ్యపట్నంగా చేయవలెననీ పీలేటి నర్సయ్యగారి అధ్యక్షతన గాంధీ పార్కులో సెప్టెంబరు 10 వ తేదీన జరిగిన పౌరసభలో తీర్మానించారు.

యువజన కాంగ్రెసు

మొన్న ఓలేటి నర్సింగంగారి యాజమాన్యాన పట్టణ యువజన కాంగ్రెస్ స్థాపన జరిగింది. పి. దోగాగారు, హెచ్. సూర్యనారాయణ రావుగారలను అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోవడమైనది. స్వ వి.

---

4 కాలం తరువాయి

ప్రాక్టీసునర్హతను ప్రభుత్వము కేసు కట్టివేసి రద్దుచేయ్యడం అన్యాయమనీ ఆ ఉత్తర్వును ఉపసంహరించుకోవలసిందనీ తీర్మానించారు. సభవారి తీర్మాను ప్రకారం ఏర్పడిన రాయబారవర్గం నిన్న ప్రభుత్వ సహాయ కార్యదర్శి మాటల సంగతి మా పాఠకులకు తెలిసిదే.

రెవెన్యూ ఆఫీసరు నియామకం

కాంట్రాపేమను తీర్మానం

చెన్నపురి, సెప్టెంబరు 13: మేయరు డా॥ పి. యుగంధర్లుగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం రిప్పన్ భవనాల్లో కార్పొరేషను సమావేశం జరిగింది. సమావేశానికి పూర్వం మేయరు ఎన్నికలో ఒకదళం ఇండియన్ క్రిస్టియనులకు, మరోదళం యూరోపియన్ క్రిస్టియనులకు అవకాశం ఇవ్వాలని మేయరు ఎన్నిక విచారణ సంఘంవారు తీర్మానించారు. కుప్పనాథ్ సమ్మెలో ఒక ఇన్స్పెక్టరును, ముగ్గురు మోటారు కొట్టానీ పెద్ద దెబ్బలు తగులకేనీ వాళ్లకు పరిహారం ఇవ్వబడును దనీ ప్రశ్నల కాలంలో చెప్పారు. తరువాత సర్జన్ గార్డెనున్న దగ్గర కార్పొరేషను వారు తీసుకున్న రెండు రోడ్లకు, భవ్యం - బషీర్ అనీ, మళ్లరోడ్లు అనీ ఇంకోదానికి భవ్యం - బషీర్ వీధి అనీ పేరుపెట్టి తీర్మానించారు

దక్షిణ మద్రాసు కు రూ 20 లక్షల 50 వేలు ఖర్చు పెట్టి ఒక వాటర్ మెయిన్ వెయ్యడానికి కమిషనరు దాఖలు చేసిన స్కీముకు సభవారు రంగీకరించారు. పూండీ రిజర్వాయరుపై కాస్సులువారికి కలహక్కు లేదో నిర్వచించటానికి మేయరు, హమీద్ ఖాన్, వెంకటస్వామినాయుడు గారలు గల ఒక సంఘాన్ని నియమించటానికి తీర్మానించబడింది.

కొత్తవారు వచ్చేదాకా రెవెన్యూ ఆఫీసరుగ ఎం. కృష్ణారావునాయుడుగారినే వుంచాలని ప్రభుత్వంవారు సూచించారని కమిషనరు నోటుపెట్టారు. వెనక కాస్సులువారు సూచించిన దొరస్వామి మొదలయ్యారే వుండానీ, కాస్సులువారి హక్కులలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోరాదనీ చక్రయ్యశెట్టిగారన్నారు. కొంత చర్చలయినాక కార్పొరేషనువారు వెనక తీర్మానించినట్లు రెవెన్యూ ఆఫీసరు అడిషనల్ చార్జి తీసుకోవటానికి దొరస్వామి మొదలయ్యారినే నియమించాలనీ, ఇందుకేమైన ఆక్షేపణవుంటే కమిషనరే చార్జి తీసుకోవాలనీ సభవారు తీర్మానించారు.

'పరీక్షలకు కూర్చోరాదు'

ఎల్. ఐ. ఎం. విద్యార్థుల నిశ్చయం

సెప్టెంబరు 13. ఎల్. ఐ. ఎం. విద్యార్థులు నిన్న మధ్యాహ్నం సమావేశమై విద్యార్థుల కష్టనష్టాలు నివారించ బడేదాకా సెప్టెంబరు పరీక్షలకు వెళ్లరాదనీ జరిమానాలు చెల్లించరాదనీ నిశ్చయించుకున్నారు. న్యాయమైన హక్కులకోసం తాము పోరాడుతున్నందువల్ల ప్రజా సహకారాన్ని అర్థిస్తూ మరో తీర్మానాన్ని చేశారు.

పరీక్షలు – హాస్టలువ్యవహారాలు

వెళ్లిపోవాలని చెప్పిన 5 గురు విద్యార్థులు హాస్టలు వదలివెళ్లారు. వీళ్లు ఇప్పుడు 641 మంది పిల్లలు వున్నారు. 201 మంది సెప్టెంబరు పరీక్షలకు కూర్చోవలసి వుంది. ఇందు కొంతమంది ఆఖరు సంవత్సరములో వున్నారు. హాస్టలులో మరుగు 140 మంది వున్నారు. అందు 80 మంది ఈ పరీక్షలకు కూర్చోవలసి వుంది స్కూలు వ్యవహారాలు ఇంకా ఆలోచిస్తున్నామని ప్రభుత్వాధికారులు చెబుతున్నారు.

విచారణ జరిపించండి

ఎల్. ఐ. ఎం. సమితి కార్యకారిణీ సంఘంవారు డా॥ కాంతారావుగారి అధ్యక్షతన నిన్న ప్రిన్సిపాల్‌ను వెళ్లి చూసి, ఈ వ్యవహారాల విచారించటానికొక కమిటీ వేసి, వారి అభిప్రాయం వచ్చేదాకా పరీక్షలు ఆపివుంచవలసిందని విన్నవించారు. శిక్షణచర్యను ఉపసంహరించుకొని, విద్యార్థుల కోర్కెల ఆలోచిస్తామని అధికారులు చెప్పవలె నన్నారు. వాటిని వారి ఇష్టప్రకారం ఆలోచిస్తామని ప్రిన్సిపాల్ అన్నారు.

24 వ తేదీ ఎల్. ఐ. ఎం. కాన్ఫరెన్సు

డా॥ కాంతారావుగారి అధ్యక్షతను కీల్పాకులో నిన్న ఎల్. ఐ. ఎం సమితి కార్యసంఘంవారు సమావేశమై ఈనెల 24 వ తేదీన ఎల్. ఐ ఎం. వైద్యుల ప్రత్యేక సమావేశాన్ని జరుపనిశ్చయించారు. ఎల్. ఐ. ఎం. స్కూలు మూసేసినందుకు విద్యాశాఖా కార్యదర్శికద్దరు వెంటనే ఒక రాయబారం పంపుతీర్మానించారు.

ఎల్. ఐ. ఎం. సమితి సానుభూతి

రాష్ట్రీయ ఎల్ ఐ. ఎం. సమితి పట్టణ సంఘాలవారు మొన్న సమావేశమై విద్యార్థుల కష్టాలయెడ సానుభూతి వెల్లడిస్తూ, విద్యార్థుల పక్షాన్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితికి ఆందోళన తెలుపుతూ, అధికారులు వారి యెడ దయచూపవలెననీ సానుభూతిపరులు సహాయం చెయ్యటానికి విద్యార్థులు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించవలెననీ తీర్మానించారు. రూల్ మెడికల్

8 కాలం చూడుడు

నూలు వర్తకులకు లాభముల పరిమితి

హెచ్చింపవలెనని నూలువర్తకుల కోర్కె

చీరాల, సెప్టెంబరు 11: నూలు, కంట్రోలు ధరలకు, వాడుకొనువారికి సక్రమముగా అందుబాటు అగులాగున చూచుటకు, పల్లాలోని నూలువర్తకులు ఇబ్బందులు తొలగించుటకు కావలసిన చదుపాయములు చేయుటకు అలోచించుటకును ఈ పురిలో మున్న శ్రీయుత కొత్తగూడు రంగనాయకులు గుప్తగారి అధ్యక్షతను గుంటూరు పల్లా నూలువర్తకులభ్యర్థ జరిగినది.

నూలు వర్తకులకు నూలు, గడ్డలకంట్రోలు ధరలకు లోబడి నూలు, గడ్డలకంట్రోలు ధరలకు లోబడి యిబ్బందులను గురించి గుంటూరు వాస్తవ్యులు శ్రీయుత మానెపల్లి సత్యనారాయణ ఉపన్యసించిరి. నూలువర్తకులకు జిల్లా సంఘము ఉండవలెనని ముగుళ్ళ వాస్తవ్యులు శ్రీయుత ఈశ్వరు మైలారుగారు దీర్చిరి. నూలుపరిశ్రమలో పరిశ్రమ చేసి రేషనింగుపద్ధతి అమలు జరిపి అందరికిని నూలు సప్లై చేయించిన దుకు చీరాల టెక్స్టైలు కంట్రోలు ఆఫీసరుగారికిని, మద్రాసు టెక్స్టైలు కమిషనరుగారికిని ధన్యవాదము లర్పించుచూ తదితరులు మాట్లాడిరి.

తదుపరి గుంటూరుజిల్లా నూలు వర్తకుల సంఘమును స్థాపించుటకు తీర్మానించి సుమారు 200 మంది సభ్యులను చేర్పించిరి. శ్రీయుత నూనె గోవిందరాజులు శ్రేష్టిగారు (గోకాక్ మిల్లు ఏజంటు) అధ్యక్షులుగను, కర్గిలా నాగభూషణంగారు ఉపాధ్యక్షులుగను, మద్దు సాంబయ్యగారు కార్యదర్శిగను, ఆవ్వాసు మైలారుగారు సంయుక్త కార్యదర్శిగను, కొత్తగూడు రంగనాయకులు గుప్తగారు కోశాధికారిగాను, కమిటీలో 89 మంది సభ్యులగను ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

సభలో ఈక్రింది తీర్మానములు చేయబడెను. నూలు, చేనేతవస్త్ర వర్తకులు ఒక్కరే చిల్లరగా నోటు వ్యాపారము చేయకూడదని సాదరుచేసిన ఉత్తరవును రద్దు చేయవలెను. తెల్లనూలు, రంగునూలు వ్యాపారము ప్రతి నూలువర్తకుడును చేసుకొనుటకు అనుమతించుచూ వుత్తరవులు దయచేయవలెను. మిల్లువస్త్రములు మీద వలెనే నూలువ్యాపారమునకుగూడ లాభముల పరిమితి నూటికి 12 నుండి 20 రూపాయలవరకు హెచ్చించి అందు బాటులోకువర్తకులకు నూటికి 12-8-0 పరకును, చిల్లర వర్తకులకు రు 7-8 0 ల వరకును ఏర్పాటు చేయవలెను. (స్వ. వి.)

ఎల్లస్వాదు

ఆర్. సి. మిస్కీ యింగువ

వాడుడు. అది యింగువలలో శ్రేష్టమైనది. రక్తవృద్ధిగావించి, శీర్ణకోశం చక్కపరచును.

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల యెరుపును తగ్గించును.
- తలకొప్పి మాన్పును.

కీపా రు. 2-7-0. పో. బా. 543, బొంబాయి

యేజంట్లు:

సౌత్ యిండియా సప్లయిస్, 117, అప్పియప్పవీధి, మద్రాసు.

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"వివలైన్ హైరాయిలు" (రిజిస్టర్)

వెంట్రుకలు మునినరసినవారే, అమూలాగ్రంగా నల్లగా నినినిలాదువట్లు చేయును. ఇది 10 సంవత్సరములు పైగా డాక్టరులే వాడబడి విఫలుర్యేయబడినది. రంగువేయకుండ మానెయ్యండి. పేరెంటో కలవైన వాడకం ప్రారంభించండి. పెద్ద కీపా రు 3-4/-లు, చిన్నకీపా రు 2/- మూడుసార్లు కంటే పోస్టేజ్ ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో, 286, వైనాబజారురోడు, మద్రాసు.

ప్రాక్టిషనర్లు:—సి. జె. సేత్, 2, బంగారు

అఖండ హిందూస్థాను మహాసభ

బొంబాయి, సెప్టెంబరు 12: అఖండ హిందూస్థాను మహాసభ అక్టోబరు 7, 8 తేదీలలో ఢిల్లీలో సమావేశమౌతుంది శ్రీ నృపేంద్రనాథ్ సర్కారు, భారత ప్రభుత్వానికి మాజీలా సభ్యుడు, ఈ సమావేశానికి అధ్యక్షత వహింతురు. ఎన్. సి. కేల్కరు, డా॥ జి. యస్. అరండేల్, జమ్నాదాస్ మెహతా, డా॥ గోకులచంద్ నరాంగ్, డా॥ రాధాకుముదముఖర్జీ, కునాల్ సరుణజన్ గాంగ్లు, ముస్లిం గాంగల ప్రముఖులందరు, యీ సమావేశపు ఆహ్వాన సంఘ సభ్యుల్ల తరఫున త్వరలో పంపఆహ్వాన పత్రాలపైన సంతకాలు చేయుటకు అంగీకరించారు.

Want Blossom-White Teeth ?

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.



DENTOXYL TOOTH PASTE

SOLD AT ALL CHEMISTS.

THE DENTOXYL CO., Sadar, KARACHI.

పో. బా. 3116 యునైటెడ్ ఏజన్సీస్ బెజవాడ, బొంబాయి. (ఆంధ్రప్రదేశ్రిస్టిక్)

బ్యూటు 1-కి రు 1/-వంతున అన్నిస్టోర్లలో దొరకును.



ఇంటిలోనో జిక్కిలి ప్రపంచతో దూరుకున్న రైల్వేపనులు చేయుటకు అనుకూలముగా సుందులాగను, సరిగాను సమర్థకముగాను పనిచేయునట్లు చక్రాని యీ యెక్స్ట్రా స్ట్రాంగు కీలెస్ లివర్ గడియారము ప్రత్యేకముగా రచయారుచేయబడినది. అది నిరర్థకము మనుసంరక్షి నిర్దుష్టముగా పనిముట్లతోను, పనితనముతోను రచయారుచేయబడినది. రైల్వేవారిలోను, రవితరులలోను దాల సంవత్సరములనుండి యీ గడియారము దాంచిన విస్తారమగు ఆదరణ. దానియిర్కర్షమును, అపూర్వమైన విలువను రుజువు చేయుచున్నది.

రైల్వే సర్వీసు

ఎక్స్ట్రాస్ట్రాంగు కీలెస్ లివర్ గడియారం స్టాంపుగల క్వాలిటీ 15 జూయల్సు

నికిల్ సిల్వర్ కేసు .... రు.52

WEST END WATCH Co

BOMBAY CALCUTTA

రవాణాలు సక్రమంగా లేనందున ప్రకటించిన రకాలన్ని దొరకకపోవచ్చు. స్టాకులో నరుకు వున్నందవరకు, ఆర్డర్లు సక్రమంగా నిర్వహింపబడును.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

మనోజ్ఞమైన ముఖలావణ్యమును మీ రేల పొందగూడదు!

మీరు యీసూత్రమును, అనగా ప్రతిరాత్రి రెండు బైల్ బీన్సు పుచ్చుకొనవలె ననునది ఆచరించినచో—శరీరారోగ్యమువలన శరీరమునకు అందముకల్గి మీ చర్మము మనోజ్ఞముగా నుండును.

బైల్ బీన్సు రక్తములోని కల్మషములను తీసివేసి, రక్తమును వృద్ధిపరచి రక్తనాళములను పోషించి ఇతరలోపములు మొదలగువాటిని పోగొట్టును. మీరు అందమయిన శరీరము కావలెనని యున్న నేటి రాత్రి నుండి యే బైల్ బీన్సు సేవించుడు.

ప్రతిదినము 10,00,000కు పైగా బైల్ బీన్సు అమ్మబడుచున్నవి. మందులవర్తకు లందరు బైల్ బీన్సును అమ్ముదురు.

దాదా అండ్ కంపెనీ,

పి. టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:—బైల్ బీన్సు వనస్పతిపదార్థములచే తయారుచేయబడుటచే, సుఖముగా ప్రతిరాత్రియు సేవించవచ్చును. అవి క్రమమును బలపర్చి, సుఖవిరేచనమగునట్లు చేయును. ఇదేవిధముగా శరీరమునకు ఆరోగ్యమును, అందమును కల్గజేయును.

BILE BEANS

బైల్ బీన్సు యిమ్ములను ఎక్కువ అందపరచును.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.